# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

నిజామాబాద్
గురువారం
24.07.2025

సంపుటి : 15 సంచిక: 312
పేజీలు: 8 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్




## రుద్రుడై దిగొచ్చే దేవుడు

వినూత్న కథా చిత్రాలు, పాత్రలపరంగా ప్రయోగాలతో తమిళ, తెలుగు భాషల్లో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకున్నారు అగ్ర హీరో సూర్య. అయితే గత కొంతకాలంగా ఆయన చిత్రాలు ఆశించిన స్థాయిలో ఫలితాల్ని సాధించడం లేదు. దీంతో భారీ విజయంతో వరుస ఫ్లాప్‌లకు బ్రేక్ వేయాలనే సంకల్పంతో ఉన్నారాయన. ఈ నేపథ్యంలో బుధవారం సూర్య పుట్టినరోజును పురస్కరించుకొని ఆయన నటిస్తున్న 45వ సినిమా 'కరుప్ప' తాలూకు టీజర్‌ను విడుదల చేశారు. ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తున్నది. 'కొబ్బరికాయ కొట్టి కర్పూరం వెలిగిస్తే శాంతించే దేవుడు కాదు..మనసులో మొక్కుకొని మిరపకాయలు దంచితే రుద్రుడై దిగొచ్చే దేవుడు..' అనే బ్యాక్‌గ్రౌండ్ వాయిస్‌తో ప్రారంభమైన టీజర్ మాస్, యాక్షన్ అంశాలతో ఆకట్టుకుంది. సూర్య భిన్న పార్శ్వాలు కలిగిన పాత్రలో కనిపించారు. కంప్లీట్ మాస్ అవతార్‌లో ఆయన అభిమానుల్ని మెప్పించేలా ఉన్నారు.





# కరీంనగర్‌లో భారీ వర్షం



- లోతట్టు ప్రాంతాల ఇండ్లలోకి చేరిన వరద నీరు
- రోడ్లన్నీ జలమయం
- పొంగిన పొర్లినాలాలు
- స్మార్ట్ సిటీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం
- గ్రామాల్లో పొంగిన వాగులు, వంకలు..
- నీట మునిగిన పొలాలు









కరీంనగర్ జిల్లాలో మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షా లకు జిల్లా కేంద్రం అతలాకుతలం అయింది. కరీంనగర్ జిల్లాతో పాటు పలుచోట్ల వర్షా లు కురుస్తున్నాయి. పంటలు వేసి చాలా రోజులుగా వర్షా ల కోసం ఎదురు చూస్తున్న రైతులకు ఈ వానలు ఊరటనిచ్చాయి. నగరవాసులకు మాత్రం నరకం చూపించాయి. వర్షా కాలంలో కురిసిన మొట్టమొదటి భారీ వర్షా నికే పరిస్థితి ఇలా ఉంటే .. రానున్న రోజుల్లో ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఎక్కడిక్కడ నాలాలు పూర్తిగా నిండిపోయి, రోడ్లన్నీ జలమయం అయ్యాయి. రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వర్షా కాలం రాకముందే నాలాల్లో పూడిక తీయాల్సిన నగరపాలక సంస్థ యంత్రాంగం అప్రమత్తంగా లేకపోవడం నగర ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యాయి.

- కరీంనగర్ చట్టం

### ఆరోగ్యవంతమైన సమాజం కోసమే హెల్త్ క్యాంపులు

## రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



**చట్టం, సికింద్రాబాద్:** ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని ధ్యేయంతో ప్రభుత్వం హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేస్తుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం ఖైరతాబాద్ యూసుఫ్ గుడ లోని కృష్ణకాంత్ పార్క్ లో జీహెచ్ఎంసీ కార్మికులు ,ఉద్యోగులు, పొదుపు సంఘాల సభ్యులకు నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివైద్య శిబిరం లో ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రజల ఆరోగ్యం కోసం జీహెచ్ ఎంసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని అన్ని ప్రాంతాల్లో హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాద్ రాష్ట్ర రాజధాని ఇక్కడ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యంగా ఉండడానికి జిల్లా రెవెన్యూ , మున్సిపల్ ,మెడికల్ సిబ్బంది కలిసి మెడికల్ క్యాంప్ ఎర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అందరూ ఇక్కడ వైద్య పరీక్షలు చేసుకోండి ఉచిత మందులు ఇస్తారని తెలిపారు.బోనాల పండుగ అయిందని,సీజనల్ మారుతుంది... వాతావరణ మార్పు వల్ల జబ్బులు వచ్చే అవకాశం ఉందన్నారు.మీ ఆరోగ్యాలు కాపాడడానికి మీ ఏరియకు వైద్య బృందాలు వస్తున్నాయని తెలిపారు.ఆర్టీసీ లో మహిళలు 200 కోట్ల ఉచిత టికెట్లు మైలురాయి దాటుతుందని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.గురుకులాల్లో నాణ్యమైన ఆహారం అందించడానికి మెస్ చార్జీలు పెంచడం జరిగిందని,ఈ ప్రభుత్వం మీది ఆశీర్వదించండి..ప్రజా పాలన ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందన్నారు.శానిటేషన్ కార్మికులకు ఆరోగ్య భద్రత కై మేయర్, జిహెచ్ఎంసి కమిషనర్, జిల్లా కలెక్టర్ తో కలిసి కిట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, కలెక్టర్ హరిచందన దాసరి,కార్పొరేటర్లు , అజారుద్దీన్, నవీన్ యాదవ్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్న

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**చట్టం, బడంగ్ పేట్:** మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ లో మాజీ ఎంపీపీ, తాజా మాజీ కార్పొరేటర్ సిద్దాల లావణ్య బీరప్ప* కుమారుడు సిద్దాల దినేష్ ఆధ్వర్యంలో ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిద్దాల చిన్న బీరప్ప, సిద్దాల అంజయ్య, భూపాల్ రెడ్డి, దీప్లాల్ చౌహాన్, అనిల్ యాదవ్, రాజ్ కుమార్, బొక్క రాజేందర్ రెడ్డి, మదారి రమేష్, లక్ష్మణ్ ముదిరాజ్, విజయ్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, దయానంద్, లలిత జగన్, నిర్మల, సుర్వి లత, బిందు తదితరులు పాల్గొన్నారు.

## ఏటీసీని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ త్రిపాఠి, ఎమ్మెల్యే జయవీర్**

**చట్టం, నాగార్జునసాగర్:** హాలియాలోని అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్తో కలిసి ఎమ్మెల్యే ఏటీసీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా యంత్రాలను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఏటీసీ ప్రిన్సిపల్ మల్లికార్జునను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ ఏటీసీల ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో హాలియా ఏటీసీని ప్రారంభించేలా చూస్తానని తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, రోబోటిక్ ఎక్సలెన్సీ , ఇతర యంత్ర సామాగ్రిని జాగ్రత్తగా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఐటీఐలో జిల్లా కలెక్టర్ , ఎమ్మెల్యే.. నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలో రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష నిర్వహించారు. నియోజక వర్గంలో సాంకేతిక సమస్య కారణంగా కొంతమంది లబ్ధిదారులకు రేషన్ కార్డులు మంజూరు కాలేదని, వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని శాసనసభ్యులు జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గానికి కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల విషయమై మాట్లాడుతూ.. తక్కువ ఇండ్లు మంజూరయిన గ్రామాలకు సంబంధించి మరోసారి పరిశీలన చేయించి, కేటాయించిన ఇండ్లన్నీ గ్రౌండ్ అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. సమీక్షలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, ఇన్చార్జ్ తహశీల్దార్ రఘు, ప్రిన్సిపల్ మల్లికార్జున్ రావు పాల్గొన్నారు .



CHATTAM NEWS

చట్టం సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# పెన్షన్ పెంచకపోతే ఉద్యమం మళ్లీ భగ్గుమంటుందిఎన్పీఆర్డి హెచ్చరిక

- సెర్ప్ కార్యాలయం ముట్టడి చేసిన వికలాంగులు
- వర్షంలోనూ పోరాటం .. సీఈఓ హామీతో ధర్నా విరమణ
- పెన్షన్ రూ.6000కు పెంచాలి...తక్షణమే పెండింగ్ పెన్షన్ల మంజూరు చేయాలి



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** వికలాంగుల సంక్షేమం మాటల్లో మాత్రమే మిగిలిపోకూడదని, కార్యాచరణల్లో స్పష్టత చూపించాలని డిమాండ్ చేస్తూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డి) ఆధ్వర్యంలో సెర్ప్ కార్యాలయం ఎదుట బుధవారం ముట్టడి నిర్వహించారు. జోరు వర్షాన్ని త్రివేలు చేసి, పెద్దఎత్తున రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన వికలాంగులు ప్రభుత్వ వైఖరిపై నిరసన గళం విప్పారు. అందాల పోటీలకు కోట్లు... వికలాంగుల పెన్షన్‌కు డబ్బులేవా?" ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య మాట్లాడుతూ...ప్రభుత్వానికి అందాల పోటీలు నిర్వహించేందుకు కోట్లు ఖర్చు చేయడానికి నిధులు ఉంటే, వికలాంగుల పెన్షన్ పెంచేందుకు డబ్బులు లేవా?" అని నిలదీశారు.పెన్షన్‌ను రూ.4,016 నుంచి రూ.6,000కి పెంచి, 2024 జనవరి నుంచే అమలుచేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ చేయూత పథకాలు, నూతన దరఖాస్తులపై నిర్ణయం తీసుకోవాలని, తీవ్రమైన వైకల్యం కలిగిన వారికి ప్రత్యేకంగా రూ.20,000 అలవెన్స్ మంజూరు చేయాలని పేర్కొన్నారు.

**ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమం ఉధృతమవుతుంది.**

జూలై 5-23 మధ్య రాష్ట్రవ్యాప్తంగా తహసీల్దార్లు, ఆర్డీవోలకు వినతిపత్రాలు, జూలై 17న కలెక్టరేట్ ల వద్ద ధర్నాలు చేసినా ప్రభుత్వం స్పందించలేదని విమర్శించారు.పెన్షన్లపై నోరెత్తని ముఖ్యమంత్రి, లక్షలాది వికలాంగుల వేదన కనపడడం లేదా?" అని అడివయ్య ప్రశ్నించారు.2018 ఎన్నికలలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 19 నెలలుగా పెన్షన్ పెంపు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు.

**తీవ్ర వైకల్యం ... ప్రత్యేక అలవెన్స్ అవసరం**

రాష్ట్ర అధ్యక్షుడు కె.వెంకట్ మాట్లాడుతూ..15,000 మందికి పైగా తీవ్ర వైకల్యం ఉన్న వికలాంగులు మంచానికే పరిమితమయ్యారు. వారిపై కుటుంబ సభ్యులు 24 గంటలూ సేవలు అందిస్తున్నారు. వైద్య ఖర్చులు పెరిగిపోతున్నాయి. వీరి కోసం తక్షణమే ప్రత్యేక అలవెన్స్ మంజూరు చేయాలి" అని డిమాండ్ చేశారు.ఇప్పటికే జిల్లాల వారీగా వెరిఫికేషన్ పూర్తైందని, ఇక ఆలస్యం తగదని హెచ్చరించారు.

**నైబర్‌హుడ్ సిబ్బందిపై అన్యాయం**

నైబర్‌హుడ్ కేంద్రాల్లో పని చేస్తున్న వికలాంగులకు తక్కువ వేతనం మాత్రమే ఇచ్చి, అదే సాకుగా పెన్షన్లు రద్దు చేయడం దారుణమని సంఘం నేతలు మండిపడ్డారు.వారికి తిరిగి పెన్షన్ మంజూరు చేయాలి. కొత్తగా ఏర్పడుతున్న సీహెచ్‌సీల్లో వికలాంగులనే సీసీలుగా నియమించాలి" అని డిమాండ్ చేశారు.

**సీఈఓ దివ్య హామీ... ధర్నా తాత్కాలిక విరమణ**

సెర్ప్ సీఈఓ దివ్య, మాట్లాడుతూ...పెన్షన్ పెంపు అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాను. రెండు నెలల్లో పెండింగ్ పెన్షన్లు మంజూరు చేస్తాం. తీవ్ర వైకల్యం ఉన్నవారికి ప్రత్యేక అలవెన్స్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లలో వికలాంగులకు వాటా కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ హామీకి అనుగుణంగా ధర్నా తాత్కాలికంగా విరమించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు...రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, కాషాప్ప, స్వామి, ఉపేందర్, నాగలక్ష్మి, మధుబాబు, కమిటీ సభ్యులు చంద్రమోహన్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి భుజంగారెడ్డి, ప్రకాష్, జయలక్ష్మి, భాగ్యలక్ష్మి, మల్లేష్, నర్సింలు, పిచందు, , షాహిన్ బేగం, శేఖర్ గౌడ్, బాలయ్య, సుల్తాన్ రమేష్, లలిత, బాలకృష్ణ, మేరీ, మంగమ్మ, లావణ్య, గణేష్, శివ, పార్వతి, లక్ష్మిపతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవాన్ని వేగవంతంగా పూర్తి చేయాలి



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** పచ్చదనం పెంపే లక్ష్యంగా జిల్లాలో వన మహోత్సవ కార్యక్రమాన్ని వేగవంతంగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వన మహోత్సవం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వనమహోత్సవంలో భాగంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో విరివిగా మొక్కలు నాటాలని ఆదేశించారు. జిల్లాలో ఈ సంవత్సరం 69 లక్షలు 55వేల మొక్కలు నాటేలా ప్రణాళికలను రూపొందించడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు ఆయా శాఖల ఆధ్వర్యంలో 44 శాతం మొక్కలు నాటడం జరిగింది అని తెలిపారు. శాఖల వారిగా నాటిన మొక్కల వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, రాబోయే 15 రోజులలోపు మొక్కలు నాటే ప్రక్రియను పూర్తిచేయాలని, ప్రతి మొక్కను జియోట్యాగ్ చేయాలని స్పష్టం చేశారు. హార్టికల్చర్ మొక్కల నాటుదలకు వ్యవసాయ శాఖ సహకారం తీసుకోవాలని ఎంపీడీఓలకు సూచించారు. మొక్కలు నాటిన వెంటనే సంబంధిత వివరాలు అటవీ శాఖ అధికారులకు పంపించాలని అన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై సమీక్షించిన కలెక్టర్, వెంటనే నిర్మాణాలను పూర్తి చేయాలని, మార్కౌట్ పూర్తి చేసిన ఇండ్లకు గ్రౌండింగ్ పనులు తక్షణమే ప్రారంభించాలన్నారు. మేస్త్రీల కొరత ఉండకుండా తగిన సన్నాహాలు చేసుకోవాలని సూచించారు. ఇసుక కొరత రాకుండా తహసీల్దార్లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి సంబంధించి లబ్ధిదారుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవోలను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డిఎఫ్ఓ నాగిని భాను, ఆర్డీవోలు రత్నకల్యాణి, కోమల్ రెడ్డి, డీఈఓ పి. రామారావు, జెడ్పి సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, ఏడి సర్వే & ల్యాండ్ రికార్డ్ ఆర్. సుదర్శన్ సహా పలువురు జిల్లా, మండల స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** వర్షాకాలంలో ఎక్కువగా వ్యాపించే కాలానుగుణ వ్యాధులపై వైద్యులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. బుధవారం పట్టణంలోని బంగల్‌పేట్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాల కారణంగా రోగుల సంఖ్య పెరిగే అవకాశముందని, అలాంటి పరిస్థితుల్లో వైద్యులు, సిబ్బంది సమయానికి విధులకు హాజరై, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆసుపత్రి పర్యటన సందర్భంగా రోగుల నమోదు, రోగనిర్ధారణ పరీక్షలు, మందుల పంపిణీ వంటి అంశాలపై వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించి, వాటిని సమగ్రంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. మందుల గదిని పరిశీలించి, అందుబాటులో ఉన్న ఔషధాల వివరాలు, గడువు తేదీలను తెలుసుకున్నారు. టీకాల గదిని తనిఖీ చేసారు. పారిశుధ్యం విషయంలో పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య స్థితి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రైవేట్ హాస్పిటళ్లలు ధీటుగా అన్ని రకాల వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వారికి భరోసా ఇచ్చారు. ఈ తనిఖీలో జిల్లా వైద్యాధికారి డా. రాజేందర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిలో RDO, పోలీస్ అధికారులకు ముస్లిం కమిటీ ఘన సన్మానం



**చట్ట, ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి పట్టణంలో ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (RDO), సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (CI) మరియు రెండవ సబ్ ఇన్‌స్పెక్టర్ (SI) నీ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ముస్లిం సమాజ సమస్యలపై అధికారులతో ప్రత్యక్షంగా చర్చించే ఒక వేదికగా నిలిచింది. కమిటీ అధ్యక్షుడు షేక్ గయాసుద్దీన్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ మీర్, ఎండి ముకరం, అజీజ్ ఉర్ రెహమాన్, ఎండి అహ్మద్, అహ్మద్ పాషా, హబీబ్ జానీ, ముజీబ్, యోనస్, తజాముల్, సుమర్, ఖ్రుము, యూసుఫ్, రఫీ, నజీమ్ ఉల్లా, సాబెర్ తదితరులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు ముస్లింల కమ్యూనిటీలో వస్తున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వారు వాటిని విచక్షణతో పరిశీలిస్తూ, త్వరితగతిన పరిష్కరించే హామీ ఇచ్చారు. ప్రజలతో సన్నిహితంగా ఉండి, న్యాయంగా స్పందించే విధంగా పనిచేస్తామని RDO మరియు పోలీస్ అధికారులు తెలియజేశారు. అంతటితో ఆగకుండా, వారి సేవలకు గుర్తుగా కమిటీ తరపున అధికారులను శాలువాలతో సత్కరించి, స్మృతిచిహ్నాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం సమాజం అధికారుల మధ్య సానుకూల సమన్వయానికి ఒక మంచి ఉదాహరణగా నిలిచింది.

# యూరియా మళ్లింపు పై సంయుక్త తనిఖీలు



**చట్టం / నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా నేడు రెవెన్యూ,పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు ఉమ్మడిగా యూరియా అవసరాలకు నిమిత్తంగా రైతులకు మాత్రమే చేరాల్సిన విధంగా తెలంగాణ వ్యవసాయ మంత్రిత్వ ఆదేశాల మేరకు నేడు ఎమ్మార్వో,పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు యూరియా అనుబంధ సంస్థలు కాకుండా ఇండస్ట్రీ అవసరాల నిమిత్తము రాయితీ యూరియా మళ్లింపు పై వ్యవసాయ శాఖ రెవెన్యూ శాఖ పోలీస్ శాఖల ఆధ్వర్యంలో ఈరోజు నగరంలో విస్తృత తనిఖీలు చేపట్టడం జరిగినది. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు రాయితీ యూరియాను ఇండస్ట్రియల్ పనుల నిమిత్తము ఏమైనా వాడుతున్నారేమోనని అనుమానాస్పద యూనిట్లను తనిఖీ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. రాయితీ యూరియాను వ్యవసాయ అవసరాల నిమిత్తము వాడాలని ఇండస్ట్రియల్ పనుల నిమిత్తము మళ్లింపు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలలో ఎమ్మార్వో బాలరాజు, వ్యవసాయ అధికారి మహేందర్ రెడ్డి, ఎస్సైలు ఉదయ్, గంగాధర్, ఆర్ఐ ప్రభాకర్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**చట్టం భీంగల్ :** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో మూడు దశల పోరాటం ప్రారంభమైంది. దానిలో భాగంగా భీంగల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా యూఎస్పీసీ నాయకులు, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం బాలయ్య మాట్లాడుతూ, ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి, ఈ నెలాఖరులోగా ప్రక్రియను పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డీఈఓలను పదవీ నుంచి తొలగించాలని, కొత్త జిల్లాలకు డీఈఓ పోస్టులు, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓలు, కొత్త మండలాలకు యంఈఓ పోస్టులు మంజూరు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ రూపొందించి, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, పెన్షనర్ల బిల్లులు విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 హెడ్‌మాస్టర్ పోస్టులు మంజూరు చేయాలని పేర్కొన్నారు. పండిట్, పిఇటి పోస్టుల అప్‌గ్రేడేషన్ పూర్తయిన నేపథ్యంలో జిఒ 2, 3, 9, 10లను రద్దు చేసి, జిఒ 11, 12ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంకా, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, పైరవీ డిప్యూటేషన్లను రద్దు చేయాలని, గురుకుల టైమ్‌టేబుల్ సవరణ చేయాలని, కెజిబివి, మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని సూచించారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకాలపు జీతాలు చెల్లించాలి, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాన్ని అమలు చేయాలని కోరారు. మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్ధతిలో వేతనాలు చెల్లించాలి. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లోని పండిట్, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేసి పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించే ఉత్తర్వులు ఉపసంహరించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యారంగంలో ఎన్జీవో జోక్యం తగదు, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్లు విడుదల చేయాలని స్పష్టమైన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్పీసీ మండల నాయకులు సంగీత, భూమేశ్వర్, ఇమ్మాన్యుయేల్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# QR కోడ్‌తో నేరుగా ఎమ్మెల్యేకు ఫిర్యాదు



**చట్టం, ఎల్లారెడ్డి :** ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే మదన్ మోహన్ వినూత్న ప్రయత్నం QR కోడ్ ద్వారా సమస్యల నమోదు అవకాశం కల్పించారనీ ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ నియోజకవర్గ ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి వేగంగా స్పందించడం లక్ష్యంగా ఓ వినూత్న ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు. తాజాగా, ప్రజల సమస్యలను సులభంగా స్వీకరించేందుకు QR కోడ్ రూపంలో ప్రత్యేక ఫామ్‌ను అభివృద్ధి చేశారు. ఈ QR కోడ్‌ను మొబైల్ కెమెరాతో గూగుల్ లో స్కాన్ చేయగానే ఓ ఆన్‌లైన్ ఫామ్ ఓపెన్ అవుతుంది. ప్రజలు తమ సమస్యలు, అవసరాలు, అభిప్రాయాలు అందులో నమోదు చేయవచ్చు. ఈ డిజిటల్ ఫామ్ ద్వారా వచ్చిన ప్రతి సమస్యను శాసనసభ్యులకు నేరుగా చేరి, వాటి పరిష్కారం కోసం ఆయన వ్యక్తిగతంగా పరిశీలించి చర్యలు చేపడతారు. ఈ విధానం ప్రజలకు సామాన్య స్థాయిలోనూ గమనించదగిన విధంగా సమస్యను తెలియజేసే వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి పౌరుడు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు



**చట్టం గాంధారి:** కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం గాంధారిలో ఎల్లారెడ్డి డి ఎల్ పి ఓ సురేందర్ విచారణ చేపట్టారు. సర్వే నంబర్ 1046 చెందిన స్థలాన్ని పరిశీలించారు. అనుమతులు లేకుండా కొందరు కోకాలు ఏర్పాటు చేసిన విషయాన్ని గ్రామపంచాయతీ సిబ్బంది వివరించారు. ఇప్పటికే వాటిని తొలగించినట్లు తెలిపారు. ప్రభుత్వ భూములు ఎవరైనా అక్రమంగా కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డి ఎల్ పి ఓ అన్నారు.

# చర్ల ప్రభుత్వ ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్ సేవలు



**చట్టం, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గంలోని చర్ల మండల కేంద్రంలో తొలిసారిగా ప్రభుత్వ ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లతో ఈ సేవలు ప్రారంభమయ్యాయి. ప్రారంభ దినానే ఐదు ట్యూబెక్టమీ ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించగా, ఆస్పత్రి సిబ్బంది అంకిత భావంతో పనిచేశారు. స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సూచనలతో అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవడం ద్వారా ఈ సేవలు ప్రారంభమయ్యాయి. ఇతివేళా, ట్యూబెక్టమీ వంటి సాధారణ శస్త్ర చికిత్సల కోసం ప్రజలు 60 కిలోమీటర్లు ప్రయాణించి భద్రాచలం ఆసుపత్రికి వెళ్లాల్సిన అవసరం ఉండేది. ఇప్పుడు అదే సేవలు చర్లలో అందుబాటులోకి రావడంతో చర్ల, పరిసర గ్రామాల మహిళలకు పెద్ద ఉపశమనం లభించింది. చాలా కాలంగా ఆరోగ్య సదుపాయాల కోసం ఎదురుచూస్తున్న మారుమూల ప్రాంత ప్రజలు ఈ అభివృద్ధిపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**చట్టం మెదక్ ప్రతినిధి :** రాష్ట్రంలోని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు అందించాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, రేషన్ కార్డు పేద కుటుంబాలకు ఎంతో కీలకమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం పెద్ద శంకరంపేట రైతు వేదికలో రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఆర్డీవో రమాదేవి, ఇతర అధికారులతో కలిసి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ అత్యంత నిరుపేదలకు రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియ చేపట్టిందని ప్రభుత్వం చేసిన ఘనతగా పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని మెదక్ జిల్లాలో 9,960 కొత్త రేషన్ కార్డులు మంజూరి చేస్తున్నామని, సుమారుగా 34 వేల కుటుంబాలు రేషన్ కార్డులో పేర్లు నమోదు చేయడం జరిగిందని, 45 వేల కుటుంబాలకు మెదక్ జిల్లా వ్యాప్తంగా రేషన్ కార్డుల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామన్నారు. గతంలో మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకుని రేషన్ కార్డు రాక ఇబ్బందులు పడ్డ వారిని కూడా గుర్తించి వారందరికీ అర్హత మేరకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. రేషన్ కార్డు ప్రక్రియ అనేది నిరంతరంగా కొనసాగుతుందని ఇంకా ఎవరైనా మిగిలిపోయిన వారు ఉంటే వారికి కూడా అందిస్తామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పెద్ద శంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు. సిబ్బంది హాజరు పట్టిక, మందుల స్టాక్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ పరిశీలించి వైద్యశాల సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యా రంగంలో చీకటి కోణం!!

**చట్టం, నిర్మల్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో విద్యా హక్కు చట్టం అమలు తీరు, ప్రైవేట్ పాఠశాలల స్వైరవిహారంపై తీవ్ర చర్చ జరుగుతోంది. ప్రభుత్వ ఆదేశాలను, సెలవు నిబంధనలను ధిక్కరిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా సెలవు దినాల్లో కూడా పాఠశాలలను నడుపుతూ విద్యార్థుల హక్కులను కాలరాస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థల ఆగడాలు శృతి మించాయి. ముఖ్యంగా 'ఎల్కేజీ, యూకేజీ నుంచి నీట్, ఐఐటీ' వంటి ఆశలు రేకెత్తిస్తూ తల్లిదండ్రులను ఆకర్షిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలు, విద్యార్థులకు కనీస విశ్రాంతిని కూడా ఇవ్వకుండా, సెలవు దినాల్లోనూ ప్రత్యేక తరగతులు, అదనపు కోచింగ్‌ల పేరుతో తరగతులు నిర్వహిస్తున్నాయి. ఆదివారాలు, పండుగ సెలవులు, వేసవి సెలవులు, దసరా సెలవులు వంటివి విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని, కుటుంబంతో గడిపే సమయాన్ని అందిస్తాయి. కానీ, ప్రైవేట్ పాఠశాలలు వీటిని కాలరాస్తూ, విద్యార్థులపై విపరీతమైన ఒత్తిడిని పెంచుతున్నాయి. ఇది వారి శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, బాల్యంపై పెను ప్రభావం చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21A ప్రకారం విద్య ప్రాథమిక హక్కుగా గుర్తించబడింది. దీని ఆధారంగా రూపొందించబడిన విద్య హక్కు చట్టం (RTE Act, 2009) 6 నుండి 14 సంవత్సరాల పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్యను అందిస్తుంది. ఈ చట్టం పాఠశాల పనిదినాలు, బోధనా గంటలు, మౌలిక వసతులు, ఉపాధ్యాయవిద్యార్థి నిష్పత్తి వంటి అనేక నిబంధనలను నిర్దేశిస్తుంది. RTE చట్టం ప్రకారం ప్రాథమిక పాఠశాలలకు కనీసం 200 పనిదినాలు, 800 బోధనా గంటలు ఉండాలి. సెలవు దినాల్లో తరగతులు నిర్వహించడం ఈ నిబంధనలను స్పష్టంగా ఉల్లంఘించడమే. అలాగే, శారీరక శిక్షలు, మానసిక వేధింపులు, అదనపు ఫీజుల వసూలు, ప్రవేశానికి స్క్రీనింగ్ పరీక్షలు కూడా చట్టవిరుద్ధం. కానీ ప్రైవేట్ పాఠశాలలు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తూ, నిరంతరం అకడమిక్ ఒత్తిడిని పెంచుతున్నాయి. అదనపు ఫీజులు, పుస్తకాలు, యూనిఫారాలు, రవాణా వంటి వాటికి అధిక మొత్తంలో డబ్బులు గుంజడం వంటివి ఒక ఎత్తయితే, విద్యార్థులకు విశ్రాంతినివ్వకుండా నిరంతరం తరగతులు నిర్వహించడం మరో పెద్ద ఉల్లంఘన. ఇవి విద్యార్థుల సహజసిద్ధమైన ఎదుగుదలకు, ఆటపాటలకు, సృజనాత్మకతకు అడ్డుపడుతున్నాయి. ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరిస్తూ నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాలలపై చర్యలు తీసుకోవడానికి విద్యాశాఖ అధికారులు సంసిద్ధంగా ఉన్నప్పటికీ, రాజకీయ జోక్యం వారి చేతులు కట్టేస్తోందని స్పష్టమవుతోంది. జిల్లా విద్యాశాఖ అధికారులు (DEOs) మరియు జిల్లా కలెక్టర్లు సైతం ఈ విషయంలో నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. పలు జిల్లాల్లో అధికారులు, "మేం చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాం, నోటీసులు కూడా ఇస్తున్నాం. కానీ, రాజకీయ నాయకులు రంగంలోకి దిగిన తర్వాత మేము ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడుతోంది. రాజకీయ జోక్యం వల్ల చర్యలు నిలిచిపోతున్నాయి" అని వ్యాఖ్యానించడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తుంది. తెలంగాణ విద్యా చట్టం, 1982 మరియు RTE చట్టం, 2009 ప్రకారం, ప్రైవేట్ పాఠశాలల కార్యకలాపాలను నియంత్రించడానికి, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవడానికి విద్యాశాఖ అధికారులు, ముఖ్యంగా DEOలు మరియు జిల్లా కలెక్టర్లకు విస్తృత అధికారాలు ఉన్నాయి. పాఠశాలల గుర్తింపు రద్దు చేయడం, జరిమానాలు విధించడం, అవసరమైతే పాఠశాలలను మూసివేయాలని సిఫార్సు చేయడం వంటి అధికారాలు DEOలకు ఉంటాయి. అలాగే, RTE చట్టం ప్రకారం, గుర్తింపు లేకుండా పాఠశాలను నడిపితే రూ. లక్ష వరకు జరిమానా, ఉల్లంఘన కొనసాగితే ప్రతి రోజుకు రూ. 10,000 అదనపు జరిమానా విధించవచ్చు. కొన్ని సందర్భాల్లో, ఉల్లంఘనలకు పాల్పడిన ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అధికారులు ప్రయత్నించినప్పుడు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులు వెంటనే రంగంలోకి దిగి, జిల్లా అధికారులపై, కలెక్టర్లపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. చర్యలు తీసుకోవద్దని, లేదా వాటిని వాయిదా వేయమని ఒత్తిడి చేస్తున్న సందర్భాలు కోకొల్లలు. కార్పొరేట్ విద్యాసంస్థలకు రాజకీయ నాయకులతో బలమైన సంబంధాలు ఉండటంతో, జిల్లా స్థాయి అధికారులు వారి మాట వినలేని పరిస్థితి ఏర్పడుతోంది.



**వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**

# ఘనంగా జర్నలిస్టు కిషోర్ గౌడ్ జన్మదిన వేడుకలు



**చట్టం, శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండల ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి, మృదుస్వభావి, సహచర మిత్రులు జర్నలిస్టు, బాసంపల్లి కిషోర్ గౌడ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన శివ్వంపేట శివారులోని ఒక గెస్ట్ హౌస్ లో బుధవారం నాడు సాయంత్రం ఘనంగా జరిగాయి. మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొడ్డు రవి, గౌరవ అధ్యక్షులు ఇసు గారి మల్లేష్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు అందరూ కలిసి కిషోర్ గౌడ్ ను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. దేవుళ్ళ చల్లని దీవెనలతో ఇలాంటి జన్మదిన వేడుకలు 100 సంవత్సరాలు ఆనందంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా జర్నలిస్టులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొడ్డు రవి, గౌరవ అధ్యక్షులు ఇసుగారి మల్లేష్, జర్నలిస్టులు బాసంపల్లి పోచ గౌడ్, పెద్దగొని నటరాజ్ గౌడ్, ముంద్రాతి బాలేష్, బుర్ర మహేష్ గౌడ్, పోల్దాస్ వెంకటస్వామి, పల్లె వీరేష్, కొత్త కుమ్మరి ప్రకాష్, కే సురేష్ తదితరులు ఉన్నారు.

# సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో బంగారు, వెండి వ్యాపారస్తులతో సమావేశం



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్‌పల్లి పట్టణంలోని బంగారం, వెండి వ్యాపారస్తుల అందరితో ఈ రోజు పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా పట్టణం లో దొంగతనాలు, నేరాలు నివారించుటలో భాగంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి అనిల్ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ అందరి భాగస్వామ్యంతో పట్టణంలోని బంగారం షాప్, పరిసర ప్రాంతాలన్నీ అత్యాధునిక సీసీ కేమరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీనికి వ్యాపారస్తులందరు అత్యాధునిక సీసీ కేమారాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రావడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో బంగారం షాప్‌ల వర్తక సంఘం అధ్యక్షుడు బెజ్జారపు నవీన్ కుమార్, వారి సంఘం సభ్యులు 50 మంది వరకు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు చేపట్టాలి



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** రైతులకు ఎరువుల కొరత రాకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నిర్మల్ మినీ ట్యాంక్‌బండ్ సమీపంలోని గాయత్రి ఫర్టిలైజర్‌తో పాటు కొండాపూర్ గ్రామంలోని శ్రీ సాయి ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలలో ఉన్న విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ప్యాకింగ్ లేబుళ్లు, తయారీదారుల వివరాలు, గడువు తేదీలు, రిజిస్టర్లు, రసీదుల పుస్తకాలను పరిశీలించారు. అన్ని రికార్డులు సరిగ్గా నిర్వహించాలని యజమానులకు సూచించారు. రైతులకు అవసరమైన పరిమాణంలో మాత్రమే ఎరువులు విక్రయించాలన్నారు. ఎరువుల కొనుగోలుకు వచ్చిన రైతులతో మాట్లాడిన కలెక్టర్, వారి సాగు చేసిన పంటలు, భూమి విస్తీర్ణం వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు నకిలీ విత్తనాలు, మందులు కొనకూడదని, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎరువులు, క్రిమిసంహారక మందులు భూసారానికి అనుగుణంగా వాడాలని, అధికంగా వాడితే దిగుబడిపై ప్రభావం ఉంటుందని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో జిల్లా వ్యవసాయ శాఖాధికారి అంజి ప్రసాద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# బాసర త్రిబుల్ ఐటీ మూడో విడత జాబితా విడుదల



**చట్టం, బాసర :** 2025 రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ), బాసర, మహబూబ్‌నగర్ కేంద్రాల్లోని ఆరు సంవత్సరాల సమీకృత ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి సంబంధించిన మూడో విడత ఎంపిక జాబితాను ఈ నెల 25వ తేదీన కౌన్సెలింగ్ చేయనున్నట్లు విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు. అలానే, అన్‌ఫిల్డ్ గ్లోబల్ కోటాలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యార్థులు గ్లోబల్ ఆప్షన్‌ను ఎంచుకున్నవారి కోసం జూలై 24న కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

**త్వరలో ఎన్సిసి, స్పోర్ట్స్ కోటా సీట్ల భర్తీకి చర్యలు:**

ఎన్సిసి, స్పోర్ట్స్ కోటా విద్యార్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన జరిగిన విషయం విధితమే. ఎన్సిసి, స్పోర్ట్స్ అధికారుల పరిశీలన తరువాత తుది జాబితా వెలువడనుంది. తదనుగుణంగా తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు. వివరాల కోసం విద్యార్థులు మరియు తల్లిదండ్రులు విశ్వవిద్యాలయ అధికారిక వెబ్ సైట్: www.rgukt.ac.in ను సందర్శించాలని కోరారు.

# ఘనంగా బాలగంగాధర్ తిలక్ జయంతి

**చట్టం నిజామాబాద్:** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప దేశభక్తుడు బాలగంగాధర్ తిలక్ జయంతిని పురస్కరించుకొని న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో నగరంలోని తిలక్ గార్డెన్‌లోని ఆయన విగ్రహానికి న్యాయవాదులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాద జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ, బాలగంగాధర్ తిలక్ స్వయం పాలన కోసం, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో దేశభక్తి, జాతీయ భావాన్ని పెంపొందించడం కోసం విశేష కృషి చేశారని కొనియాడారు. స్వరాజ్యం నా జన్మ హక్కు అనే నినాదంతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తన పత్రికల ద్వారా స్వతంత్ర ఉద్యమాన్ని నిర్వహించారని గుర్తు చేశారు. ముఖ్యంగా సమాజంలో స్వదేశీ ఉద్యమాన్ని ప్రోత్సహించారని, జాతీయ సమైక్యత కోసం అందరినీ ఏకతాటిపైకి తీసుకురావడానికి సామూహిక గణేష్ ఉత్సవాలను కూడా నిర్వహించి జాతీయ భావాన్ని, ఐక్యమత్యాన్ని నెలకొల్పేందుకు తీవ్రంగా కృషి చేశారని జగన్ మోహన్ గౌడ్ పేర్కొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
నిజామాబాద్
గురువారం
24.07.2025


# జాడీమల్కాపూర్ పరవళ్లు

- జలకళను చూసేందుకు ఆసక్తి చూపుతున్న పర్యాటకులు..
- పరవళ్లు తొక్కుతున్న ఎత్తిపోతల



**చట్టం న్యూస్ జహీరాబాద్:** తెలంగాణకర్నాటక రాష్ట్రాల సరిహద్దు మొగుడంపల్లి మండల జాడీమల్కాపూర్ గ్రామానికి అతి సమీపంలోని ఉన్న ఎత్తిపోతల జలకళ సంతరించుకుంది. ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటంతో ఎత్తి పోతలకు భారీ వరదనీరు చేరి పరవళ్లు తొక్కుతుంది. అదేవిధంగా చిన్న కొండల మధ్య నుంచి పెద్దలోయలోకి నీరు జారి పడటం ఇక్కడ ప్రత్యేకత, జహీరాబాద్ పరిసర ప్రాంతాలతో పాటు, తెలంగాణ కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, వివిధ ఆయా రాష్ట్రాల ప్రాంతాల నుంచి అదేవిధంగా సమీప గ్రామాలు, గిరిజన తండాల ప్రజలు ఎత్తిపోతలను చూసేందుకు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు..

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ



**చట్టం, కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాక్స్ ద్వారా పంపిణీ చేస్తున్న యూరియా బస్తాల సరఫరా, విక్రయాలపై రికార్డులను పరిశీలించారు. ప్రతి రైతుకు ఎన్ని బస్తాలు యూరియా అందుతున్నాయో, వారు వాడుతున్న భూముల వివరాలను పరిశీలించి, సరిగా సరఫరా జరుగుతున్నదా లేదా అన్నది గుర్తించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం పంట వేసిన రైతులకు అవసరమైన యూరియా మాత్రమే పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎవరికైనా అధిక మొత్తంలో బస్తాలు ఇవ్వడం జరిగితే, బాధ్యత వహించే సొసైటీ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ తనిఖీకి రెవెన్యూ డివిజనల్ అధికారి నక్క శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, తహసీల్దార్ వరప్రసాద్ తదితర అధికారులు హాజరయ్యారు.

## ట్రైలర్స్ కాలనీ సమస్యలపై సిపిఎం నేతలు మున్సిపల్ కమిషనర్‌కు వినతి



**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని ట్రైలర్స్ కాలనీలో నెలకొన్న సమస్యలపై సిపిఎం నేతలు మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. వివరాల్లోకి వెళ్తే, ట్రైలర్స్ కాలనీలో గత 20 ఏళ్లుగా అనేక సమస్యలు కొనసాగుతున్నాయని, స్థానికులు తీవ్రంగా బాధపడుతున్నారని సిపిఎం నగర కార్యదర్శి సుజాత పేర్కొన్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజలు లేని ప్రాంతాల్లో మురికికాలువలు, రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ, జనాలు నివసిస్తున్న చోట మాత్రం మౌలిక సదుపాయాల కొరత ఉందన్నారు. మురికి నీళ్లు నిలిచిపోవడంతో దోమలు, ఈగల వల్ల విష జ్వరాలు, ఇతర ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ఇంట్లోకి పాములు, తేలు వంటి విషపూరిత పురుగులు రావడం వల్ల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లోనే ప్రథమ ప్రాధాన్యతతో మురికికాలువలు, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే సమస్యల పరిష్కారం అయ్యే వరకు ప్రత్యేక ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ వినతి కార్యక్రమంలో కాలనీవాసులు లతా, జ్యోతి, భూలక్ష్మి, రుకుంబాయ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## మోస్రా మండల పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదు



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లాలోని మోస్రా మండల కేంద్రానికి సంబంధించిన పి ఆర్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం మోస్రా జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో ప్రారంభించారని మండల అధ్యక్షులు ఎస్. రాములు తెలియజేశారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎస్. విజయభాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గంగోని కిషన్, పాఠశాల ఇంచార్జ్ హెడ్మాస్టర్ ఎం. బాలాజీ రావు, జిల్లా కార్యదర్శి పి. రాజేశ్వర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కే. హరీష్ చరణ్, మోస్రా మండల అసోసియేట్ అధ్యక్షులు చత్రు నాయక్, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ శోభాయి తదితరులు పాల్గొన్నారు.

## మోస్రాలో ఒకటి డెంగ్యూ పాసిటివ్



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని మోస్రా గ్రామానికి చెందిన ఒకరికి డెంగ్యూ సోకినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ Dr.విజయ్ కుమార్ తెలియచేశారు. డెంగ్యూ సోకిన విషయం తెలుసుకున్న మండల సిబ్బంది. చుట్టుపక్కల 50 ఇండ్ల వరకు దోమ మందును పిచికారి చేయించినట్లు బోధన్ మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ అక్తర్ హుస్సేన్ తెలియజేశారు. మలేరియా సోకిన విషయం తెలుసుకున్న ఎంపీడీవో కె .శ్రీనివాస్, మండల సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ విజయకుమార్, ల్యాబ్ టెక్నీషియన్ మోహన్, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## నడిరోడ్డుపై విద్యుత్తు స్తంభం.. పొంచి ఉన్న ప్రమాదం



**చట్టం వలిగొండ :** విద్యుత్ శాఖల మధ్య సమన్వయ లోపం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొత్త రోడ్డు వేసిన సంతోషం లేకుండా పోయింది. రోడ్డు వేసే ముందు విద్యుత్ స్తంభాలను పక్కకు జరిపి ప్రణాళిక బద్ధంగా పనులను చేపట్టాలి. కాని వలిగొండ మండల కేంద్రంలోని అయ్యప్ప కాలనీలో విద్యుత్ శాఖ, గ్రామ పాలనాధికారుల మధ్య సమన్వయ లోపం వలన స్తంభాలను పక్కకు జరపకుండా అలాగే ఉంచి సీసీ రోడ్డు వేశారు. రోడ్డు విశాలంగా మారినా, మధ్యలో విద్యుత్ స్తంభాలు ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. నడి రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం ఉండడం అంటే రహదారిపై ప్రయాణించే వాహనాలకు, పాదచారులకు ఇబ్బంది కలిగించే విషయం. ఇది ప్రమాదాలకు కూడా దారితీయవచ్చు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## నిజామాబాద్‌లో లైసెన్స్ సర్వేయర్ పరీక్షలు: 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలు



**చట్టం నిజామాబాద్:** లైసెన్స్ సర్వేయర్స్ థియరీ, ఫ్లోటింగ్ ఎగ్జామినేషన్స్ 2025 సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించేందుకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య కఠిన నిషేధిత ఆదేశాలు జారీ చేశారు. అండర్ సెక్షన్ 163 BNSS (భారతీయ న్యాయ సంహిత)ని అమలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలోని నిజామాబాద్ డివిజన్ పరిధిలోని పరీక్షా కేంద్రాల వద్ద జూలై 27, 2025 (శనివారం) నాడు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు థియరీ పరీక్ష, మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఫ్లోటింగ్ ఎగ్జామినేషన్ ఉంటుంది.

**సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ ప్రకారం అమలులో ఉండే నిబంధనలు**

పరీక్షా కేంద్రాల వద్ద ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు. నిషేధిత వస్తువులతో పరీక్షా కేంద్రాల వద్ద తిరుగవద్దు. పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాలలోని అన్ని జిరాక్స్ సెంటర్లను జూలై 27, 2025న ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు మూసివేయాలి. ఈ నిషేధిత ఉత్తర్వులు జూలై 27, 2025 ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిజామాబాద్ డివిజన్, టౌన్ 3 పోలీస్ స్టేషన్ పరిధిలోని పరీక్షా కేంద్రాల వద్ద అమలులో ఉంటాయని పోలీస్ కమిషనర్ కార్యాలయం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొంది. ప్రజలు, ముఖ్యంగా పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఈ నిబంధనలను పాటించి, పోలీసులకు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## పందుల గుంపులో కూరగాయల మార్కెట్ ?



**చట్టం బీబీపేట్ :** బీబీపేట్ మండల కేంద్రంలో కొనసాగుతున్న రోజువారి కూరగాయల మార్కెట్ పందుల గుంపులో కొనసాగుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో ప్రతి గల్లీలో పందులు స్వైరవిహారం చేస్తున్నా స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఫలితంగా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని మండల కేంద్ర వాసులు వాపోతున్నారు. రోజు వారి సంతలోనైతే నిత్యం సంతలోనే పందులు స్థావరాలు ఏర్పర్చుకొన్నా పట్టించుకునే నాధుడు కారువయ్యారని విమర్శిస్తున్నారు. కూరగాయల వ్యాపారస్తులు విక్రయాలు జరిపి మిగిలిన సరుకులు అక్కడే నిల్వ చేసి వెళుతుంటారు .తిరిగి మరుసటి రోజు వచ్చి వ్యాపారం చేసే క్రమంలో పందులు ఆడిందే ఆటగా పాడిందే పాట అన్న చందంగా పందుల సమస్య తయారైంది. పందులు ఆరగించి వదిలేసిన సరుకులనే తిరిగి యథేచ్ఛగా విక్రయిస్తారని వినియోగదారులు వాపోతున్నారు. నిత్యం ఇదే తరహాలో విక్రయాలు జరుగుతున్నా అధికారులు గాని స్థానిక. నాయకులు గాని పట్టించుకొని పందుల స్వైర్య విహారాన్ని నివారించే ప్రయత్నం చేసిన పాపాన పోలేదని ఘాటుగా విమర్శిస్తున్నారు. అసలే వర్షాకాలంలో అనేక సీజనల్ వ్యాధులు ప్రబలే పరిస్థితులు ఉంటాయని చెబుతున్న అధికారులు ఈ విషయంలో చోద్యం చూస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. పారిశుద్ధ్య విషయంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడానికి గ్రామంలో పందుల స్వైర్యవిహారం ,పందుల గుంపులో కూరగాయల విక్రయాల నిర్వహణ లాంటి సమస్యలే చక్కటి ఉదాహరణ అని మండల వాసులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా మార్కెట్లో, పట్టణంలో పందుల స్వైర్యవిహారం పై నివారణకు తగు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి మరి.

## అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి..!



**చట్టం, ముధోల్ :** ఇంస్టాగ్రామ్ లో అమ్మాయి పేరుతో పరిచయం పెంచుకున్న యువకుడు. చివరికి తానే బ్రదర్ అంటూ మాటలు మార్చి ముధోల్ మండలం విట్టోలి తండా గ్రామంలో ఉద్యోగాలు ఇప్పిస్తానం టూ గ్రామస్థుల నుండి ఒక్కొక్కరి నుండి 20వేల రూపాయలు వసూలు చేసి కుచ్చుటోపి వేశాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సూర్యాపేట జిల్లా జాన్ పహాడ్ చెందిన బనవత్ గణేష్ ముధోల్ మండలం విట్టోలి తాండకు చెందిన మహేందర్ ను పరిచయం చేసుకొని ఇంస్టాగ్రామ్ లో అమ్మాయిల నటిస్తూ. పరిచయం అయ్యాడు నీకు ఉద్యోగం ఉంటేనే పెళ్లి చేసుకుంటా అంటూ డ్రామా వేషాలు వేశాడు అంతే కాకుండా మాయజాలంలో నెట్టేశాడు. తర్వాత మా అన్నయ్య నీకు మంచి ఉద్యోగం ఇప్పిస్తాడు అంటూ మరో వేషం మార్చాడు. మా అన్నయ్య కనిపించని వ్యక్తి అది గణేష్ కూడా చూశారా..ఆశారానికి గురికావడం అంటే ఇదే హైదరాబాద్ మహానగరంలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ అతని స్నేహితుడు ఉమేష్ నుండి 20,000 వసూలు చేశాడు ఇంకా అదే గ్రామం నుండి కాకుండా ఇతర గ్రామాల నుండి చాలా డబ్బులు వసూలు చేశాడు. మరిన్ని వాగ్దానాలు చేసి హైదరాబాద్ మహానగరంలోని తీసుకెళ్లి అదృశ్యమైన గణేష్. చివరికి తిరిగిరాని గణేష్ మా డబ్బులు కాల్ చేశాడని నేరుగా ముధోల్ పోలీస్ స్టేషన్కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు ప్రేమ పేరుతో కానీ మోసం చేసి నకిలీ క్యారెక్టర్లు బనయిస్తూ ఇటువంటి పనులు కొందరు సాంకేతిక పరంగా పలువురికి డబ్బులు కాజేస్తూ ఉన్నప్పటికీ ఇప్పటికీ మీరు సాంకేతిక కాలంలో ఇంకా ముందుకు లేరా అంటూ పోలీసులు గ్రామస్తులను హెచ్చరించారు ఇప్పటికైనా అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులను ముదురు పోలీసులు హెచ్చరించారు.

## బాసర అమ్మవారికి భారీ ఆదాయం



**చట్టం, బాసర :** పవిత్ర పుణ్యక్షేత్రం చతురతల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో బుధవారం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ ఉపాలయాల కుండీలను లెక్కింపగా 58 రోజుల ఆలయ హుండీ లెక్కింపు చేపట్టిన దేవస్థాన కార్యనిర్వహణాధికారి, వ్యవస్థాపక ధర్మకర్త శరత్ పాఠక్ , ఆదిలాబాద్ జిల్లా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు చేయడం జరిగినది. 58 రోజుల నుండి లెక్కింపు భక్తులు తమ మొక్కుల కానుక రూపంలో చెల్లించిన ఆదాయం జిల్లా సమర్పించింది. నగదు ఎనభై తొమ్మిది లక్షల డెబ్బై తొమ్మిది వేల మూడు వందల తొంబై ఆరు రూపాయలు మాత్రమే (89,79,396/) మిశ్రమ బంగారం 85 గ్రాములు మిశ్రమ వెండి 04 కిలోల700 గ్రాములు విదేశీ కరెన్సీ 25 Nos నోట్లు వచ్చాయని ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పరిపాలన అధికారి సుధాకర్ రెడ్డి దేవస్థాన పరిపాలనా/వైదిక సిబ్బంది, సూపరింటెండెంట్ శివరాజ్ పిఆర్ఓ నారాయణ పటేల్ రాజేందర్ సాయిలు వాగ్దేవి సొసైటీ సభ్యులు సిరిసిల్ల నిజాంబాద్ శ్రీ సత్య సాయి భక్తి భజన మండలి మహిళలు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ సిబ్బంది. బాసర పోలీసు సిబ్బంది, దేవస్థాన హోం గార్డ్స్ శివరామ కృష్ణ సేవా సమితి రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళ భక్తులు పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల పై బిఆర్ఎస్ పార్టీ నాయకుల సమావేశం



**చట్టం నసురుల్లాబాద్ :** రానున్న స్థానిక సంస్థ ఎన్నికలపై టిఆర్ఎస్ పార్టీ నాయకులు కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో బుధవారం రోజు మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాన్సువాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జుబేర్ విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మండల గ్రామస్థాయి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా పనిచేయాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు విఫలమయ్యాయని, ఈ విషయాన్ని గ్రామస్థాయి ప్రజలకు వివరించాలని అలాగే ప్రతి టిఆర్ఎస్ కార్యకర్త కష్టపడి స్థానిక సంస్థ ల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పనిచేయాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు గుడిసెల నరసింహులు గౌడ్, వెంకట్, టేకుర్ల సాయిలు, మోసిన్ అల్లం రాములు, గంపల శంకర్, లక్ష్మణ్,డి సాయిలు, రాజు రమేష్ రెహాన్, గంగాధర్ సాయిబాబా రమేష్, మండల స్థాయి నాయకులు గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా కేంద్రంలో ఆర్డీవో రమాదేవి ఆకస్మిక తనిఖీలు



**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా లో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని అనవసరంగా కొరత సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని మెదక్ ఆర్డిఓ రమాదేవి తెలిపారు.బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలో ఫర్టిలైజర్ షాపును ఆకస్మికంగా ఆర్డీవో రమాదేవి సందర్శించారు. షాప్ ముందు పెట్టిన యూరియా నిల్వల బోర్డు ను ఆర్డీవో రమాదేవి ముందుగా పరిశీలించి, ఆ తర్వాత, ఇప్పటివరకు ఎంత మంది రైతులకు యూరియా అమ్మారు? ఏ విధంగా అమ్మకాల ప్రక్రియ జరుగుతుంది, వివరాలను ఏ విధంగా నమోదు చేస్తున్నారు అని షాప్ యాజమాన్యం ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాంలో ఉన్న స్థాక్ ని ఆర్డిఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ. జిల్లా లో ఎలాంటి యూరియా కొరత లేదని.అనవసరంగా కొరత సృష్టి స్తే ఉపేక్షించేది లేదన్నారు. పక్కాగా అమ్మకాలు జరగాలని.. ఏ రైతుకు ఎంత అమ్ముతున్నారో... వారి ఫోన్ నెంబర్ తో సహా అన్ని వివరాలను నమోదు చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఎస్పీ ప్రసన్నకుమార్, ఇతర పోలీసు అధికారులు, అగ్రికల్చర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ రికార్డు కొరకు ఆధ్యాత్మిక భజన ప్రదర్శన




**చట్టం, శంకరపట్నం :** శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలోని శ్రీ శివరామకృష్ణ భజన మండలి సభ్యులు కరీంనగర్ జిల్లా కళాభారతిలో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ వారి పర్యవేక్షణలో ప్రపంచ రికార్డు కొరకు ఆధ్యాత్మిక భజన ప్రదర్శనలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం ప్రవీణ్ సల్వాజి మ్యూజికల్ గ్రూప్ సల్వాజీ ఈవెంట్స్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ ప్రవీణ్ సల్వాజి మరియు కళా రవళి, సోషియా కల్చరల్ అసోసియేషన్ డాక్టర్ విష్ణుదాసు, గోపాలరావు ఆధ్వర్యంలో 10 గంటల నిర్వీ రామ ప్రదర్శన ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణలోని వివిధ జిల్లాల భజన బృందాలను సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివరామకృష్ణ భజన మండలి కన్నాపూర్ వారు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ శివరామకృష్ణ భజన మండలి అధ్యక్షుడు తాటికొండ సదానందం చారి, ఉపాధ్యక్షులు నాంపల్లి రవి, కోశాధికారి పిన్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పిన్ రెడ్డి, రామిరెడ్డి, నూనె రవీందర్, పంచకోటి లింగమూర్తి, నర్సింగ్, గోజు లింగ చారి, నాంపల్లి సదయ్య, నాంపల్లి కుమార్, పంజాల రమేష్, కాటం సంపత్ రెడ్డి, పంజాల అనీల్ పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఒక వ్యక్తికి 03 రోజుల జైలు శిక్ష



**చట్టం రామగుండం కమిషనరేట్:** రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన 6 గురు వ్యక్తులను సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని, వెంకటేష్‌దుర్వ ముందు హాజరుపరుచగా 5 గురికి 10,000/రూపాయల జరిమానా విధించారు. ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్న రెండవసారి పట్టుబడిన బొంకురి శ్యామ్ సుందర్ కు 03 రోజుల జైలు శిక్ష విధించారు. కరీంనగర్ జిల్లా జైలుకు తరలించడం జరిగిందని రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వర్ రావు తెలిపారు.

## పుట్టిన రోజు సందర్భంగా తల్లిదండ్రులకు పాదాభివందనం చేసిన మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



**చట్టం న్యూస్, బాన్సువాడ :** బాన్సువాడ పట్టణంలో నివాసంలో మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా తల్లి దండ్రుల పాదాభివందనం చేసి ఆశీస్సులు పొందారు. తండ్రి పోచారం శ్రీనివాసరెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులుగా, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యుడిగా ఉన్నారు. తల్లి పుష్పమ్మతో కలిసి తల్లిదండ్రుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీలోని పలువురు నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీర్కూరులో బిజెపి కార్యకర్తల సమావేశం



**చట్టం న్యూస్ బీర్కూర్ :** రాష్ట్రంలో రానున్న స్థానిక ఎన్నికలు జెడ్పిటిసి ఎంపిటిసి ఎలక్షన్లు దృష్టిలో ఉంచుకొని బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బుధవారం బీర్కూర్ మండల కేంద్రంలో బిజెపి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు నాగేళ్ళ సాయికిరణ్ మాట్లాడుతూ రానున్న స్థానిక ఎంపిటిసి ,జడ్పిటిసి ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు తెలియజేశారు. మండలంలో గల 7 ఎంపీటీసీలు స్థానలు అలాగే జెడ్పీటీసీ స్థానం భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకుంటుందని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది, ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ మాట్లాడుతూ జడ్పిటిసి ఎంపిటిసి ఎలక్షన్లు గెలుపు దిశగా పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది అలాగే మండలం ఎంపీటీసీ జెడ్పీటీసీలు గెలుపొందేందుకు తనవంతుగా కృషి చేస్తానని కార్యకర్తలకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నాగేళ్ళ సాయికిరణ్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల ఇంచార్జ్ పోచూగోంద మండల ప్రధాన కార్యదర్శి మల్లెల యోగేశ్వర్, మండల ఉపాధ్యక్షులు హనుమాన్లు, వడ్ల బసవరాజ్, నూకల రాము, ప్రణయ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రమేష్, బిజెపి నాయకులు రవి, బీరుగొండ, పండరి, నాగేష్, రాజు, బాబు గొండ, సహదేవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒక్కొక్కరుగా ప్రాణాలు కోల్పోతుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** తాడ్వాయి మండలం దేమికలాన్ గ్రామంలో ఊరు ఊరంతా డయేరియా బారిన పడి ఒక్కొక్కరిగా ప్రాణాలు కోల్పోతుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు? అని మండిపడ్డారు. డయేరియాతో ఊరు ఊరంతా మంచం పట్టిన దారుణ పరిస్థితి పై మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కలుషిత నీరు తాగి తండ్రి, కొడుకులు మృతి చెందటం అత్యంత బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. శుభ్రమైన తాగు నీరు సరఫరాలో రూరల్ వాటర్ సప్లై డిపార్ట్ మెంట్ ఫెయిల్ అయిందన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో పంచాయతీ రాజ్ డిపార్ట్ మెంట్ ఫెయిల్ అయిందని తెలిపారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో నష్టనివారణ చర్యలు చేపట్టడంలో రెవెన్యూ డిపార్ట్ మెంట్ ఫెయిల్ అయిందని మండి పడ్డారు. దేమికలాన్ గ్రామంలో మెడికల్ ఎమర్జెన్సీ ప్రకటించి, వెంటనే మెడికల్

## మురికి నీరు నిలువ ఉండకుండా చూడాలి



**చట్టం భీంగల్ :** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో వర్షాకాలం నీళ్లు నిల్వ ఉండే ప్రాంతంలో నీళ్లు నిల్వ ఉండకుండా చూడాలని సిబ్బందిని గౌరవ కమిషనర్ గోపు గంగాధర్ ఆదేశించారు. ఇందులో భాగంగా ఒకటో వార్డులోని రాజారాం నగర్ కాలనీలో మురికినీరు నిల్వ ఉండడంతో మున్సిపల్ సిబ్బందిని వాటిని తొలగించాలని ఆదేశించడం జరిగింది. వెంటనే వారు మురికి నీరుని తొలగించడం జరిగింది. వర్షాకాలం దృశ్య పట్టణంలో ఎక్కడ కూడా వాటర్ నిల్వ ఉండకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది లు, కమిషనర్ పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు



**చట్టం, శివ్వంపేట :** తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అన్ని పథకాలు పగడ్బందీగా అమలు చేస్తుందని నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం నాడు మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి నిల్వ ఉన్న ఎరువుల బస్తాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న వెంకటేశ్వర రైతు సేవ కేంద్రాన్ని కూడా ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులకు అందిస్తున్న సేవలను వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాలను సారం నడుచుకోవాలని, రైతులను ఇబ్బందులకు గురి చేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ మహిపాల్ రెడ్డి వారిని హెచ్చరించారు. నర్సాపూర్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని అన్ని కేంద్రాలలో యూరియాతోపాటు, ఇతర ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఎరువుల దుకాణదారుల నుండి గాని, ప్రభుత్వ వ్యవసాయ సహకార సంఘం గోదాముల నుండి గాని ఎలాంటి ఫిర్యాదులు రావద్దని ఆయన స్పష్టం చేశారు. రైతులు రాజు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అభిప్రాయపడ్డారు. రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా అందుబాటులో ఉండి వారికి అవసరమయ్యే ఎరువులు సకాలంలో అందజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మహిపాల్ రెడ్డి పిఎసిఎస్ కార్యాలయంలోని గోదాములలో, అదేవిధంగా వెంకటేశ్వర రైతు సేవ కేంద్రం గోదాములలో ఉన్న ఎరువుల నిలువలను ప్రత్యక్షంగా పరిశీలించి అక్కడున్నవారికి తగు సూచనలు చేశారు. ఆర్ డి ఓ మహిపాల్ రెడ్డి వెంట శివ్వంపేట తహసిల్దార్ కమలాద్రి, మండల వ్యవసాయ శాఖ అధికారి లావణ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కిషన్ తదితరులు ఉన్నారు.

## ఎల్లారెడ్డిలో స్థానిక సంస్థల ఎన్నికలపై భాజపా కార్యశాల




**చట్టం, ఎల్లారెడ్డి :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డి మండల కార్యాలయంలో మండల స్థాయి కార్యశాల రాష్ట్ర పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు ఆదేశాల మేరకు నిర్వహించబడిందన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ అభ్యర్థులకు అన్ని విధాలుగా భాజపా అండగా ఉంటుందని, సమిష్టిగా కృషి చేస్తే ఎల్లారెడ్డిలో ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలను పార్టీ ఖచ్చితంగా గెలుచుకుంటుందన్నారు. కామారెడ్డి జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని లక్ష్యంగా పెట్టుకుని జెడ్పిటిసి స్థాయిలో పార్టీ విజయాన్ని సాధించాలన్న ఉద్దేశంతో జిల్లావ్యాప్తంగా పార్టీ శ్రేణులందరూ సమిష్టిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా ఎస్.ఎన్. రెడ్డి, మండల అధ్యక్షుడు నర్సింలు ఆధ్వర్యంలో జరిగింది.

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## ఎరువుల దుకాణాలను మరియు సలాబత్పూర్ మార్కెటింగ్ చెక్ పోస్ట్‌లను తనిఖీ చేసిన అధికారులు



**చట్టం మద్నూర్ :** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలో మద్నూర్ ఎరువుల దుకాణాలను మరియు సలాబత్పూర్ మార్కెటింగ్ ,ఆర్ టి ఏ చెక్ పోస్టులను బిచ్కుంద సహాయ వ్యవసాయ సంచాలకులు (ADA) అమీనా బీ గారు మండల వ్యవసాయ అధికారి, తహసీల్దార్ మరియు ఎస్ ఐ మద్నూర్ గారితో కలిసి యూరియా సరఫరాను తనిఖీ చేయడం జరిగింది. ముఖ్యంగా యూరియా ఎరువును పంట పొలలకే ఉపయోగించాలని , ఇతర ఇండస్ట్రీ తదితర వాటికి ఉపయోగించరాదని తెలిపారు, మండలంలో సరిపడ యూరియా అందుబాటులో ఉంది రైతులు పంటలకు అవసరం మేరకే వడాలని, అతిగా యూరియా వాడితే పంటలకు చీడ పీడలు ఆశించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. మండలంలో యూరియా ముందుగా మండల రైతులకే సరఫరా చేయాలని ఎరువుల డీలర్లకు సూచించడం జరిగింది. వచ్చిన స్టాక్ వివరాలు అందుబాటులో ఉంచాలని, స్టాక్ బోర్డ్ ,ధరల పట్టిక పెట్టాలని డీలర్లకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, తహసీల్దార్ ముజీబ్, మరియు ఎస్ ఐ విజయ్ కొండా , ఏఈ వో విశాల్, సౌమ్య, సరోజ, అనిల్ పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఎనలేని కృషి : కలెక్టర్ రాహుల్ రాజ్



**చట్టం మెదక్ ప్రతినిధి :** మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషిని కొనసాగిస్తోందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ప్రభుత్వం కల్పించిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సదుపాయాన్ని 200 కోట్ల మంది వినియోగించుకున్న సందర్భంగా బుధవారం మెదక్ ఆర్టీసీ. ప్రాంగణంలో ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సంబురాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 09 డిసెంబర్ 2023 నుండి మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తెస్తూ, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ వసతిని కల్పించిందని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో గడిచిన సుమారు 20 నెలల కాలంలోనే 200 కోట్ల సార్లు మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకున్నారని వివరించారు. తద్వారా ప్రయాణ ఛార్జీల రూపంలో రూ. 6680 కోట్లు మహిళలకు ఆదా అయ్యాయని అన్నారు. ఈ మొత్తాన్ని ఆర్టీసీ సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. మెదక్ జిల్లాలో 2.72 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేయడం వల్ల రూ. 81.04 కోట్లు ఆదా చేసుకున్నారని తెలిపారు. ఉచిత ప్రయాణ వసతి వల్ల మహిళలు తమ అవసరాల నిమిత్తం విరివిగా ప్రయాణ సదుపాయాన్ని వినియోగిస్తున్నారని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు ప్రయాణ వసతి పొందుతున్నారని, భవిష్యత్తులో పురుషులను అధిగమించే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళల సంఖ్య గణనీయంగా పెరగడంతో మన జిల్లా పరిధిలో కొత్తగా 08 బస్సులను కొనుగోలు చేశారని కలెక్టర్ తెలిపారు. ఉచిత ప్రయాణ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆర్టీసీ సంస్థ ద్వారా అన్ని రోజులు ప్రజలకు విశేష సేవలు అందిస్తూ మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు, సిబంధికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సంస్థ ద్వారా ఆయా పాఠశాలల విద్యార్థినులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన బాలికలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. పలువురు మహిళా ప్రయాణికులను, ఆర్టీసీ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డి. యం సురేఖ, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్స్ వీరబాబు, సుగుణాకర్ విద్యార్థినీ విద్యార్థులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ విజయవంతం



**చట్టం, బోధన్ :** రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపుమేరకు బుధవారం బోధన్ పట్టణం, డివిజన్‌లో పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలు బంద్ విజయవంతంగా కొనసాగింది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ, మధ్యాహ్న భోజన పథకం విస్తరణ, పెండింగ్ స్కాలర్షిప్స్ విడుదల, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ తదితర డిమాండ్లతో విద్యార్థి సంఘాల నేతలు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా AIFDS జిల్లా కన్వీనర్ ఎం. మోసిన్, AIPSU జిల్లా అధ్యక్షుడు సాయి కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వాన్ని తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో భాగంగా SFI జిల్లా కార్యదర్శి విఘ్నేష్ ను పోలీసులు అరెస్ట్ చేయడాన్ని విద్యార్థి సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

**ముఖ్య డిమాండ్లు:**

ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి
ఖాళీగా ఉన్న టీచర్, MEO, DEO, ప్రిన్సిపల్, లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలి
ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి
పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి
ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి
అద్దె భవనాల్లో నడుస్తున్న వసతి గృహాలకు స్వంత భవనాలు నిర్మించాలి
గురుకులాల్లో తీసుకొచ్చిన అశాస్త్రీయ సమయపాలనను మార్చాలి
RTCలో విద్యార్థులకు ఉచిత పాస్‌లు ఇవ్వాలి
NEP2020ను తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి
చిన్న ప్రైవేట్ విద్యాసంస్థలకు ఆర్థిక సహాయం అందించాలి
అనుమతి లేని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలి

## ఎమ్మెల్యే సూచనపై కార్యాచరణకు సిద్ధమైన మున్సిపాలిటీ



**చట్టం, ఎల్లారెడ్డి :** రెండవ వార్డు పరిధిలో నెలకొన్న రోడ్డు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపల్ కమిషనర్ మహేష్ కు వినతిపత్రం అందజేశారు. వార్డులో సీసీ రోడ్లు మరియు సముచితమైన డ్రైనేజీ వ్యవస్థ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలంలో మరింత అసౌకర్యం నెలకొంటోందని వినతిలో పేర్కొన్నారు. వర్షాకాలం కారణంగా డ్రైనేజీ లేక మూసుకుపోతున్న మురికి నీటి వల్ల తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది. ముఖ్యంగా పోచమ్మ గుడి నుంచి అమృత్ ఇంటి వరకు వెళ్లే మార్గంలో వర్షపు నీరు నిలిచిపోవడంతో ఇండ్ల మధ్య రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. ఈ మేరకు మొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి కూడా సమస్యలను తీసుకెళ్లగా, వెంటనే పరిష్కరించాలని కమిషనర్‌కు సూచించినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన కమిషనర్ మహేష్ ఇవాళ లేదా రేపు నుంచే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే బస్టాండ్ కింద ఉన్న ప్రధాన రహదారికి కొత్త సీసీ రోడ్డుతో పాటు డ్రైనేజీ ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌ను కూడా వినతిలో ఉంచారు. రెండవ వార్డును మొదటవ వార్డుతో కనెక్ట్ చేసే రహదారి పనులను చేపట్టాల్సిందిగా కోరారు.

## లారీ ఓనర్స్ ఆత్మహత్య ప్రయత్నం




**చట్టం రామగుండం :** రామగుండం లైన్ లారీ అసోసియేషన్ లోని 20 మంది లారీ ఓనర్స్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకునె ప్రయత్నం చేశారు. అక్కడ ఉన్న మిగతా లారీ ఓనర్స్ ఆపారు. వారు మాట్లాడుతూ.. మా దగ్గర 800 ల లారీలు ఉన్నాయని మాకు 2 నెలలకు ఒకసారి ఒక ట్రిప్ మాత్రమే దొరుకుతుందని, మేము సంవత్సరం కు గవర్నమెంట్ కు టాక్స్ రూపంలో లక్ష యాభై వేలు కడుతున్నామని, మా కుటుంబం రోడ్ పాలవుతుందని మాకు చావు తప్ప వేరే మార్గం లేదని మమ్ముల్ని గవర్నమెంట్ ఆదుకోవాలని అన్నారు. బొగ్గు, యూరియ, జిప్షం బుకింగ్ నిలిపి వేయాలని అందరు లారీ ఓనర్స్ మాకు సహకరించాలని, లేదంటే మేము పెట్రోల్ పోసుకుంటామని అన్నారు.

## ఆరుగురు ఐఏఎస్‌లకు సబ్ కలెక్టర్లుగా పోస్టింగ్


GOVERNMENT OF TELANGANA
ABSTRACT
IAS – IAS Officer Trainees of 2023 Batch – Telangana Cadre – Posting as Sub-Collectors – Orders – Issued.
GENERAL ADMINISTRATION (SPL-A) DEPARTMENT
G.O.Rt.No.972 Dated:23.07.2025.
Read:
From the Professor & Associate In-charge , L.B.S.N.A.A., Mussoorie, Lr.No. T-11/2/2023-ADM, dated 5.6.2025
*****
ORDER:
Consequent to completion of IAS Professional Course Phase.II training at LBSNAA, Mussoorie, the following postings of IAS Officer Trainees of 2023 batch borne on Telangana Cadre are notified:
1. Ms. Uma Harathi N., IAS(2023) is posted as Sub-Collector, Narayankhed, Sangareddy district.
2. Sri Ajmera Sanketh Kumar, IAS(2023), is posted as Sub-Collector, Bhainsa, Nirmal district.
3. Sri Abhigyan Malviya, IAS(2023), is posted as Sub-Collector, Armoor, Nizamabad district.
4. Sri Ajay Yadav, IAS(2023) is posted as Sub-Collector, Kalluru, Khammam district.
5. Sri Mrinal Shreshtha, IAS(2023) is posted as Sub-Collector, Bhadrachalam, Bhadradri-Kothagudem district.
6. Sri I E S S D Manoj, IAS(2023) is posted as Sub-Collector, Bellampally, Mancherial district.
2. The Collector & District Magistrates concerned shall take necessary action in the matter and intimate the date of joining of the Sub-Collectors for record.
( BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA )
K.RAMAKRISHNA RAO
CHIEF SECRETARY TO GOVERNMENT
To
The IAS Officer Trainees of 2023 Batch concerned.
The Director General, Dr. MCR HRD Institute, Hyderabad
The Collector & District Magistrates concerned.
The District Treasury officers concerned
The Pay & Accounts Officer, Hyderabad.
The Secretary to Government, Revenue (Ser.I) Dept.
The Chief Commissioner of Land Administration, Telangana, Hyderabad.
Copy to :
The Director, LBSNAA, Mussoorie
The Secretary to Government, DoPT, New Delhi.
The Accountant General (A&E), Telangana, Hyderabad.
The PS to Pri. Secretary to CM
The PS to CS/ Secretary, GAD
Sf/Sc
//FORWARDED BY ORDER//
SECTION OFFICER

**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** రాష్ట్రంలో ఆరుగురు ఐఏఎస్ లకు సబ్ కలెక్టర్లుగా పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2023 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన ఆరుగురిని తెలంగాణా కేడర్ కు కేటాయించినట్లు తెలిసింది. ముస్సోరీలో శిక్షణ పూర్తి చేసుకున్న వారికి పోస్టింగ్ ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఎన్.ఉమా హారతిని సంగారెడ్డి జిల్లా నారయణ్ ఖేడ్ సబ్ కలెక్టర్ గా నియమించారు. అజ్మేర్ సంకేత్ కుమార్ ను నిర్మల్ జిల్లా భైంసా సబ్ కలెక్టర్ గా, అభిగ్యాన్ మాలవ్యను నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ సబ్ కలెక్టర్ గా, అజయ్ యాదవ్ ను ఖమ్మం జిల్లా కల్లూర్, మునాల్ శ్రేష్ట ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సబ్ కలెక్టర్ గా, మనోజ్ ను మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ గా నియమించారు. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ కు తొలి సారిగా సబ్ కలెక్టర్ ను నియమించడం గమనార్హం.

# విడిన వృద్ధుడి హత్య మిస్టరీ

- **గ్రామీణ కి చెందిన వ్యక్తి డబ్బుల కోసమే హత్య చేశాడు**
- **వివరాలువెల్లడించిన భైంసా ఏఎస్పి అవినాష్ కుమార్**



**చట్టం, భైంసా :** ఇటీవల నిర్మల్ జిల్లా కుబేరు మండలం చేత గ్రామంలో చేటు చూసుకొని బుద్ధుడి హత్య కేసు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. జూలై 17 తేదీన అర్ధరాత్రి బలరాం గౌడ్ అనే వృద్ధుడు రక్తపు మడుగులో మరణించి ఉండగా ఈ ఘటనపై బుధవారం ఏ ఎస్ పి అవినాష్ కుమార్ భైంసా లోని తన కార్యాలయంలో పత్రిక సమావేశంలో కీలక విషయాలను వెల్లడించారు. అనంతరం వారు మాట్లాడుతూ... వృద్ధిని కుటుంబ సభ్యులు కరీంనగర్ జిల్లా వేములవాడకు శుభకార్యానికి వెళ్ళగా బలరాం గౌడ్ తమ వృత్తి రీత్యా కళ్ళుబట్టి నడుపుకుంటూ ఇంటి వద్ద ఉండి పోయారు. ఇది సమయంగా ఆసరా తీసుకొని అదే గ్రామానికి చెందిన కూలి కార్మికుడు సిరిమల సంతోష్ (45) అనే వ్యక్తి ఇంట్లో చొరబడి ఎవరు లేని సమయంలో కత్తితో గొంతు కోసి గ్రామ చివరన శవాన్ని పడిసినట్లు బాధితుడు తెలిపాడు అని ఏ ఎస్ పి పేర్కొన్నారు. అనంతరం ఇంట్లో ఉన్న 1,50,000 రూపాయలను తీసుకొని పరారయ్యాడు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ డాక్టర్ జానికి షర్మిల ఆదేశాల మేరకు కుబీర్ భైంసా పోలీసులు ఈ ఘటనపై ప్రత్యేక చొరవ తీసుకొని పట్టుకున్నారు. రూరల్ సీఐ నైలు ఎస్హెచ్ఓ శంకర్ సీఐ గోపీనాథ్ కుబీర్ ఎస్సై కృష్ణారెడ్డి దిల్వార్పూర్ ఎస్సై రవీందర్ ఆధ్వర్యంలోని ఒక బృందం ద్వారా ఫ్లూటింగ్ సెల్ సిగ్నల్ ఫింగర్ ప్రింట్ సిసిఎస్ సాంకేతిక సహకారంతో నిందితుడిని అరెస్టు చేశారు అనంతరం పోలీసులు నీతునికి అరెస్టు చేశారు. నిందితుడునీ వద్ద గల హత్యకు ఉపయోగించిన చిన్న కత్తి పెద్ద కత్తి గొడ్డలి మొబైల్ ఫోన్ అలాగే మృతుడి నుండి 1,50,000 స్వాధీన పరుచుకున్నారు. నిందితుడు ఇప్పటికే నిజామాబాద్ జిల్లా బాల్కొండలో కేసు నమోదు అయినట్లు పేర్కొన్నారు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు భైంసా ఏఎస్పీ అవినాష్‌కుమార్ తెలిపారు దీనితో ప్రత్యేక టీంకు జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## కులవృత్తుల కార్పోరేట్ మయం



**చట్టం రామాయంపేట :** ప్రస్తుతం సమాజం కులవృత్తులపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. కొందరు మాత్రమే ఉద్యోగాలు సాగిస్తూ జీవనం గడిపేస్తున్నారు. కొందరు మాత్రం ఒక కులానికి సంబంధించిన వృత్తి మరొకరు హంగు ఆర్భాటాలతో వేరే కులం వృత్తి చేస్తూ జీవనం గడపడానికి పునాదులు వేసుకున్నారు కానీ వృత్తికి సంబంధించిన సమాజం మూకుమ్మడిగా ఇతనిపై దాడి చేయడం జరుగుతుంది. దాడి చేయడం గాయపరచడం హేయమైన చర్యగా అభివర్ణించింది తెలంగాణ ఉన్నత కోర్టు. వివరాల్లోకి వెళితే నాయి బ్రాహ్మణ దు కానీ వ్యక్తి బార్బర్ షాప్ నిర్వహిస్తుంటే సహించలేక ఈ వృత్తిదారులు అనగా ఈ సంఘం నాయి బ్రాహ్మణ సంఘం ఆ షాప్ పై దాడి చేసింది. అప్పుడే అతను హైకోర్టును ఆశ్రయించాడు దానికి ఫలంగా అతని షాప్ కు సెక్యూరిటీ కల్పించగలరని పోలీసులకు ఆదేశాలు అందించింది . హైకోర్టు ఆదేశాలు ప్రకారం ఆ షాప్ కు పోలీసులు రక్షణ కవచంగా మారారు అయినా, ఈ కాలంలో క్యాస్ట్ అంటూ కోర్టుకెక్కడం సరైన పద్ధతేనా అంటూ 19(1,)(g) ప్రకారం ఆర్టికల్ ప్రకారం ఏ వ్యక్తి అయినా ఆయన తన పనిని ఎంచుకోవచ్చు అది అతని ప్రాథమిక హక్కు. ఆర్టికల్ 17 అస్పృశ్యత, ఆర్టికల్ 14 సమానత్వపు హక్కు ఇలా ఎన్నో సంవత్సరాల నుండి సమాజంలో లాభముంటే ఒక పని లాభం లేకపోతే ఒక పని చేస్తూనే ఉన్నారు. సమాజంలోని మనుషులు కావున అందరూ నడుంబిగిస్తేనే అస్పృశ్యత సమానత్వం గాడిలో పడతాయి. కావున హైకోర్టు మొట్టికాయలతో సమాజంలోని ఒక వర్గానికి నాయి బ్రాహ్మణ వర్గానికి కొట్టకనే కొట్టినట్లు అయింది దీనితో అన్ని వర్గాలకు గుణపాఠం కావాలి .

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తాం



**చట్టం, భైంసా :** మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తాం అని బుధవారం పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి.రమణారావు మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరిస్తామని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి. రమణారావు పేర్కొన్నారు. బుధవారం కుంటాల మండలంలోని ఓలా కుంటాల ఉన్నత పాఠశాలలో మరియు మోడల్స్ స్కూల్లో సంఘ సభ్యత్వము చేపట్టి మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతూ స్కూల్ ఉపాధ్యాయులు చాలా కాలంగా ఎదుర్కొంటున్న సమస్యలు 010 ద్వారా వేతనాలు.JL పోస్ట్ క్రియేట్ చేసి పిజిటిలకు ప్రమోషన్స్ కారుణ్య నియామకాలు, హెల్త్ కార్డ్స్ సిపిఎస్ మ్యాచింగ్రాంట్, టీజీటీల ప్రమోషన్కొత్త రిక్రూట్మెంట్ ద్వారా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం లాంటి వివిధ సమస్యలను ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసింది అన్నారు. త్వరలో అన్ని సమస్యలు పరిష్కరించడానికి సంఘం చిత్తశుద్ధితో కృషి చేస్తుంది అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పెండింగ్ బిల్లుల విషయంపై ఇదివరకే ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేశామని త్వరలోనే పెండింగ్ బిల్లులు మంజూరు అవుతాయని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులకు సంఘం కట్టుబడి ఉందని త్వరలో ఉత్తర్వులు వెలబడడానికి కృషి చేస్తామని అన్నారు. హెల్త్ కార్డులు మంజూరు కి ప్రభుత్వం ఒక ఒప్పందానికి వచ్చిందని, త్వరలో ఉత్తర్వులు వెలబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎం సిద్ధిరాం, మండల అధ్యక్షులు ఏ సతీష్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి కే ప్రవీణ్ కుమార్, మండల అసోసియేట్ అధ్యక్షులు నవీన్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ముత్యం తదితర ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## నకిలీ దొంగ సర్టిఫికెట్ తయారు చేస్తున్న వ్యక్తి రుద్ర వేణుగోపాల్ అరెస్టు




**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన రుద్ర వేణుగోపాల్ తండ్రి వెంకటేష్ (45), కోరుట్ల పట్టణంలోని ఆదర్శనగర్, అనునతను పోచమ్మ వాడ లో మంత్ర ఆన్లైన్ సెంటర్ నడిపిస్తూ గత రెండు సంవత్సరాల నుండి ఫోటోషాప్ ద్వారా దొంగ సర్టిఫికెట్లు ఎస్ఎస్ఎస్సి, ఇంటర్, డిగ్రీ, బీటెక్ మెమోలు, నకిలీ డెత్ సర్టిఫికెట్లు తయారు చేస్తూ అవసరం ఉన్నవారికి వాటిని అమ్ముతూ అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు కోరుట్ల పోలీసులు, సిసిఎస్ జగిత్యాల పోలీస్, జాయింట్ గా, నిందితుడి షాప్, మంత్ర ఆన్లైన్ సెంటర్ పైనా ఆకస్మిత దాడి చేసి, నిందితుడు వేణుగోపాల్ నీ పట్టుకొని అతని వద్ద నుండి 106 నకిలీ సర్టిఫికెట్లు (10వ, ఇంటర్, డిగ్రీ, పీజీ, బీటెక్, ఎక్సీరియన్స్, బర్త్, డెత్ సర్టిఫికెట్స్) ఒక కంప్యూటర్ ఒక ప్రింటర్ పేపర్ కటింగ్ మిషన్ లామినేషన్ మిషన్ ఒక మానిటర్ స్వాధీన పరుచుకుని, అతని మీద కేసు నమోదుచేసి, నిందితున్ని రిమాండ్ కి తరలించారు. ఇట్టి రైడ్ లో పాల్గొన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సురేష్‌బాబు కోరుట్ల, సబ్ ఇన్స్పెక్టర్ ఎమ్ చిరంజీవి కోరుట్ల, సర్కిల్ ఇన్స్పెక్టర్ సీసీఎస్ ఎం. శ్రీనివాస్, కె.రాజు సబ్ ఇన్స్పెక్టర్ సీసీఎస్, పిసిఎస్, అఫ్రోజ్ సాజీద్, వినోద్, సురేష్, కమలాకర్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## భూసార పరీక్ష రైతుకు రక్ష : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**చట్టం మెదక్ ప్రతినిధి :** భూసార పరీక్ష రైతన్నకు రక్ష అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం హవేలీ ఘనపూర్ మండలం కూచన్ పల్లి రైతు వేదికలో లారస్ ల్యాబ్ చారిటబుల్ ట్రస్ట్ మరియు ఇక్రిసాట్ సంయుక్తంగా కలిసి రైతులు వ్యవసాయ సంక్షేమం కోసం భూ పరీక్ష వాహనం ద్వారా రైతుల ముంగిట్లోకి భూసార పరీక్షలు నిర్వహించి ఫలితాలను నేల ఆరోగ్య కార్డు రూపంలో అందించడం, పంటలకు సరైన మోతాదులో రసాయన ఎరువుల వినియోగం ద్వారా సమగ్ర పోషక యాజమాన్యం పాటించి పెట్టుబడి ఖర్చు తగ్గించడం తద్వారా అధిక దిగుబడులు సాధించుకుంటూ నేల సంరక్షణ దోహదం చేయడం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూసార పరీక్ష రైతన్నకు రక్ష అని అన్నారు. ఈ వాహనం ద్వారా రైతు పొలం నుండి సేకరించిన మట్టి నమూనాలను ఉచితంగా మట్టి పరీక్షలు నిర్వహించి రైతులకు నేల ఆరోగ్య కార్డును అందజేయడం జరుగుతుందన్నారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా, మీ పొలానికి ఏ రకాల ఎరువులు అవసరమో తెలుసుకోవచ్చు మరియు తదనుగుణంగా పంటలను సాగు చేసుకోవచ్చు. అని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం హవేలీఘన్పూర్ మండలం కుచాన్పల్లి జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించి విద్యార్థులకు ఇక్రిసాట్ వారి ద్వారా భూసార పరీక్షలు నిర్వహణ అనే అంశంపై క్షుణ్ణంగా విద్యార్థులకు కలెక్టర్ అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నలు జవాబులతో పరీక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ కుమార్, ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు డా, పుష్పాజిత్ చౌదరి, విజయ రంగనాథ్ , ఏ డి ఏ విజయ నిర్మల, ఎంఈఓ మదన్ మోహన్, ఎం ఏ ఓ బాల్ రెడ్డి, ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు ఏఈఓ, రైతులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బిచ్కుంద మున్సిపాలిటీ లో దోమల నివారణకు మందుల పిచికారి



**చట్టం బిచ్కుంద:** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలోని మున్సిపాలిటీ కమిషనర్ షేక్ హయుం ఆదేశ అనుసారం బుధవారం రోజున గ్రామంలోని పలు వార్డులో దోమల నివారణ మందు పిచికారి చేయడం జరిగింది. వర్షాకాలం కావడంతో దోమల వల్ల ప్రజలకు ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తకుండా ముందు చర్యల భాగంగా దోమల నివారణ మందు పిచికారి చేయడం జరిగింది ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాల చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు చెత్తను ఎక్కడైతే అక్కడ పడేయరాదని చెత్త డాక్టర్ లోని వేయాలని వీక్ ఎంపీ చేశారు మునిసిపాలిటీ కమిషనర్ ఒక ప్రకటన తెలిపారు

## విద్యార్థుల ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలి



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలోని లక్షలాదిమంది విద్యార్థుల ఇబ్బందులను పరిష్కరించేందుకు వెంటనే ఫీజు రియంబర్స్ మెంట్స్ మరియు స్కాలర్ షిప్స్ బకాయిలను విడుదల చేయాలని బీసీ హక్కుల సాధన సమితిరాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు ఎనిమిది వేల కోట్ల రూపాయలకు పైగా యున్న బకాయిలను గత ఆరేళ్లుగా ప్రభుత్వము చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు పడుతున్న బాధలు వర్ణనాతీతమన్నారు. పెండింగ్ బకాయిలు చెల్లించనందున విద్యాసంస్థల యాజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామంటున్న దౌర్భాగ్య పరిస్థితి నెలకొన్నదన్నారు. ఫలితంగా విద్యార్థులు తమ తదనంతర చదువులను చదువుకోవడానికి అవకాశం లేని పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. ఎన్నికల ముందు విద్యార్థుల అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని 18 నెలలు గడిచిన అమలు చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడడం దుర్మార్గమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు సమస్యల పరిష్కారం కోసం బుధవారం విద్యాసంస్థల బంద్ జయప్రదంగా నిర్వహించడం జరిగిందని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బకాయిలను విడుదల చేయడంతో పాటు విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కలిగించాలని ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించాలని, విద్యార్థులకు ఉచిత బస్సుపాసులు మొదలైన డిమాండ్స్ పరిష్కరించాలని లేనిచో విద్యార్థుల ఆందోళనలు ఉధృతమైతే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని వెంకట్రాములు హెచ్చరించారు.

## డయోరియా కి ఇద్దరు బలి..



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి):** కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం దేమేకలన్ గ్రామంలో డయేరియా ప్రబలి పలువురు అస్వస్థకు గురయ్యారు. అంతేకాకుండా వాంతులు, విరోచనాలతో గ్రామానికి చెందిన చిన్న భూమయ్య, మెట్టు స్వామి అనే ఇద్దరు మృతి చెందారు. నీరు కలుషితం కావడంతోనే గ్రామంలో డయేరియా ప్రబలిందని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామంలో డయేరియా వ్యాప్తి చెందడంతో మరో 15 మంది అస్వస్థకు గురయ్యారు. డయేరియా ప్రబలడంతో గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు. డయేరియా వ్యాప్తి చెందడంతో గ్రామంలో వైద్యాధికారులు మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్తూ గ్రామస్తుల రక్త నమూనాలను సేకరిస్తున్నారు. అలాగే అవసరమైన వారికి మందులను పంపిణీ చేస్తున్నారు. గ్రామపంచాయితీ సిబ్బంది పరిసరాలను శుభ్రం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ డి ఎం అండ్ హెచ్ ఓ చంద్రశేఖర్ గ్రామానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. గ్రామస్తులు పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

## ఘనంగా మాజీ డిసిసిబి చైర్మన్ జన్మదిన వేడుకలు



**చట్టం నస్రుల్లాబాద్:** ఉమ్మడి జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కామారెడ్డి జిల్లా నసరుల్లాబాద్ మండల సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెరిక శ్రీనివాస్ ఆధ్వర్యంలో నెమ్లి సాయిబాబా ఆలయంలో పోచారం భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజ అర్చన కార్యక్రమాలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో కేక్ కట్ చేసి సీట్లు పంచుకొని జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో మాజీ ఎంపీటీసీ కంది మల్లేష్ ఆధ్వర్యంలో బస్టాండ్ ప్రాంగణంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డికి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల పోరం మండల అధ్యక్షులు కంది మల్లేష్, మాజీ ఎంపీపీ విఠల్, మాజీ జిల్లా కో ఆప్షన్ మెంబర్ మజీద్, ఖలీల్ మైస గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్లు, మారుతి పటేల్, గంగారం యాదవ్, ఉమ్మడి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల శ్రీనివాస్, మాజీ మండల సర్పంచ్ల పోరం అధ్యక్షులు వెంకట రమణ (రాము ) భాను ప్రకాష్ గౌడ్, చించు సాయిలు, సంచు నారాయణ, ఖలీల్ పోచారం భాస్కర్ రెడ్డి అభిమానులు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గురిజాల శ్రీరామ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చట్టం పరకాల:** బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, దామెర మాజీ సర్పంచ్ గురిజాల శ్రీరామ్ రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద బీజేపీ మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్కల దేవి రమేష్, వేల్పుల సుధాకర్ వాజ్పాయ్, సంతోష్‌బాబు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ నాయకులు శ్రీరామ్ రెడ్డి ప్రజాసేవా చరిత్రను స్మరించుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాళీ ప్రసాదరావు



**చట్టం /పరకాల :** పరకాల నియోజకవర్గం పరకాల రూరల్ మండలం అలియాబాద్ గ్రామ వాస్తవ్యులు ద్యాక సాంబయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తీలియజేసి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల రూరల్ మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్, ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి జంగిలి రాజేందర్ రావు, నాయకులు కొమ్మిడి మహేందర్ రెడ్డి,పరకాల మండల కోశాధికారి A. లింగయ్య గ్రామ, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నగర్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**చట్టం రామగుండం :** రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు ఎస్ రాజ్ ఠాకూర్, గోదావరిఖని లక్ష్మీనగర్ కాలనీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షించారు. కాలినడకన ప్రజల మధ్య తిరుగుతూ, వివిధ ప్రాంతాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఆయన్ను స్థానిక ప్రజలు హర్షాతిరేకాలతో స్వాగతించగా, పలు సమస్యలు, అభ్యర్థనలతో కూడిన వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజల అవసరాలపై దృష్టి సారించడం, మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోపం లేకుండా చూడటం మా ప్రభుత్వ ప్రధాన బాధ్యత. లక్ష్మీనగర్‌లో జరుగుతున్న రోడ్ల విస్తరణ, డ్రెయినేజీ వ్యవస్థ అభివృద్ధి, వీధిదీపాల మరమ్మత్తులు, నీటి సరఫరా మెరుగుదలపై అధికారులను నిర్దేశించాం. ఇప్పటికే కొంత భాగంలో పనులు ప్రారంభమయ్యాయి. మిగతా పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. ఎమ్మెల్యే ని కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, అధికారులు కలసి పర్యటనలో భాగస్వాములయ్యారు. ప్రజల అభివృద్ధికి అంకితమై పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే మరోసారి హామీ ఇచ్చారు. అధికారులు, ప్రజాప్రతినిధుల కలసికట్టుతో సమస్యలు పరిష్కారమవుతాయన్న నమ్మకంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. తమ వాడలో ఎమ్మెల్యే కాలినడకన వచ్చి పరిస్థితులు ప్రత్యక్షంగా చూడడం తమకు గర్వకారణమని పలువురు అన్నారు. ఈ పర్యటన ద్వారా ప్రజలకు సంకేతమిచ్చారు - అభివృద్ధి పనులు కేవలం మాటలకే పరిమితం కాకుండా భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని జరుగుతున్నాయని తెలిపారు.

## డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కు షోకాజ్ నోటీసు : కలెక్టర్ ఆదేశం



**చట్టం ప్రతినిధి, కామారెడ్డి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేవునిపల్లి లో వైద్యాధికారి, డిప్యూటీ డిఎంహెచ్ఓ దోమకొండ హాజరు లేనందున శోకాజ్ నోటీసులు ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘ్వాన్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దేవునిపల్లిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు. అదేవిధంగా వర్షాకాలం వ్యాధులు అధికంగా ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్య అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలు ,ఆస్పత్రిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచి వైద్య సేవల కోసం వచ్చిన రోగులకు వైద్యసేవలు అందించాలని అన్నారు. కలెక్టర్ ఆదేశానుసారం త్వరలో షోకాజ్ నోటీసులు ఇస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్ " చట్టంతో " తెలిపారు.

## బాధిత కుటుంబం సభ్యులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**చట్టం, కుబీర్:** నిర్మల్ జిల్లా కుబీర్ మండల కేంద్రంలోని బుధవారం మాజీ ఆర్మీ దొంతుల గణేష్ ఇటీవల రహదారి ప్రయాణంలో అనుకోని పరిస్థితుల్లో స్వర్గస్తులయ్యారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ప్రగాఢ సంతకం కుటుంబానికి సభ్యులకు మనోధయాన్ని అందించి మీ వెంట నేనుంటా ఎలాంటి సమస్యలు వచ్చినా నాకు నేరుగా కలిసి మీ సాధకబాధకాలను తెలుపవచ్చని భోస్లె నారాయణ్ రావు పటేల్ పేర్కొన్నారు. అదేవిధంగా పైస మండలం వాలేగాం గ్రామానికి చెందిన మాజీ సిఎస్ చైర్మన్ గంటి శాస్త్ర చికిత్స చేసుకోవడంతో వారి ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. నరసింహ నగర్ లోని భైంసా పట్టణం సరికొండ సుగుణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చంద్రే, భైంసా ఆత్మ కమిటీ చైర్మన్ సిద్ధంవార్ వివేకానంద, కుబీర్ మండలం అధ్యక్షులు బషీర్, బంక బాబు, సాహెబ్ రావు, శివాజీ, సందీప్, భూషణ్, ముధోల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగారెడ్డి, అష్ట రావుల శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కుబీర్ మండలం జడే శ్రీనివాస్ బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు,

## వర్షా ల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** తాడ్వాయి మండలంలోని సంతాయి పేట గ్రామ భీమేశ్వర ఆలయం వద్ద బుధవారం వరద ప్రవాహాన్ని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పరిశీలించారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండటంతో వాగులు, వంకలు పొంగి ప్రవహించే అవకాశాలు ఉన్నాయి.ఈ నేపథ్యంలో తాడ్వాయి మండలంలోని సంతాయిపేట భీమేశ్వర ఆలయం వద్ద వరద పరిస్థితిని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర స్వయంగా పరిశీలించారు. ప్రజలు పొలాలకు వెళ్లే సమయంలో, అవసరాల నిమిత్తం వాగులు దాటే సందర్భాలలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో జాగ్రత్తలు పాటించాలి. అవసరం లేకపోతే వాగులు దాటి వెళ్లకూడదు. పిల్లలు, వృద్ధులు, మహిళలు ఇలాంటి ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలి. అని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సదాశివ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సంతోష్ కుమార్, తాడ్వాయి ఎస్సై మురళి ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికల్ కార్డు పునరుద్ధరణకు చివరి అవకాశం



**చట్టం రామగుండం :** సింగరేణి విశ్రాంత కార్మికులు, వారి భార్యలు మెడికల్ కార్డు పునరుద్ధరణ చేయించుకొనేందుకు చివరి అవకాశం కల్పిస్తున్నట్లు ఆర్జీ 1 ఏరియా పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతేడాది నవంబరులో ఉద్యోగులు లైవ్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉండగా ఇప్పటి వరకు ఆర్జీ 1 ఏరియాలో 494 మంది అందజేయలేదన్నారు. పాక్షికంగా లైవ్ సర్టిఫికెట్ సమర్పించిన ఉద్యోగులు 745 మంది అని తెలిపారు. కార్డు రెన్యువల్ చేయించుకోకపోతే వారికి వైద్య సేవలు పొందేందుకు ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నారు. కావున తక్షణమే సంబంధిత ధ్రువపత్రాలను ఆన్ లైన్లో సమర్పించి కార్డు పునరుద్ధరణ చేయించుకోవాలని సూచించారు. ఇతర వివరాల కోసం ఆర్జీ 1 ఏరియా పర్సనల్ డిపార్ట్ మెంట్ నందు సంప్రదించగలరని ఆర్జీ 1 ఏరియా పర్సనల్ మేనేజర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## పెద్దపల్లి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల ఎంపిక

**చట్టం రామగుండం :** పెద్దపల్లి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇటీవల పత్రిక ప్రకటన ద్వారా తెలపడం జరిగిందన్నారు. మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ కి ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ వినపత్రం ద్వారా కోరడం జరిగిందన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ... జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ, మానిటరింగ్ కమిటీ ఎస్సి ఎస్టీ పిసిఆర్/పిఓఎ యాక్ట్ 1989 పెద్దపెల్లి జిల్లా నందు క్యాటగిరి ఎఫ్ నందు 5 అనధికార సభ్యుల ఎస్సీ ఎస్టీ చెందిన వారు సభ్యత్వం కొరకు, క్యాటగిరి జి నందు ముగ్గురు నాన్ అఫీషియల్ సభ్యులు స్వచ్ఛంద సేవ సంస్థలతో సంబంధాన్ని కలిగి ఉన్న ఎస్సీ ఎస్టీలు కాకుండా ఉన్న జిల్లా పెద్దపెల్లి జిల్లాకు చెందిన వారి నుంచి దరఖాస్తు చేసుకోవాలని అధికారుల కోరడం జరిగిందని ఆసక్తిగల ఎస్సీ ఎస్టీ చెందిన అభ్యర్థులు సేవా కార్యక్రమాలతో కూడిన ఆధారాలు పేపర్ క్లిప్పింగ్ లు, ఫోటోలు స్వచ్ఛంద సేవ సంస్థలకు చేసిన సేవలతో కూడిన ఆధారాలతో దరఖాస్తులు చేసుకున్నారని, ఐతే వీటికి రాజకీయ రంగు పూయకుండా, ప్రముఖ జిల్లా ప్రజా ప్రతినిదులు వారి అనుచరులకె ఇట్టి పదవులను కట్ట బెట్టెందుకే శత విధాలుగా ప్రయిత్నాలు కొనసాగుతున్నాయనే అరోపణలు ఉన్నాయని కావున జిల్లా కలెక్టర్ రాజకీయ జోక్యం లేకుండా జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల ఎంపిక రాజకీయ జోక్యం ఉంటే ఈ కమిటీ పూర్తిగా ఎస్సి ఎస్టీ లకు న్యాయం జరగక పోగా అన్యాయం జరుగుతుందని కావున ఈ కమిటీ పారదర్శకంగా నియమించాలని కోరడం జరిగిందని దినేష్ తెలిపారు.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం



**చట్టం జుక్కల్:** బాన్సువాడ డివిజన్ కేంద్రం లో SFI విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం పాఠశాలలు ప్రభుత్వం జూనియర్ కళాశాలలు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు ప్రైవేటు కార్పొరేటు కళాశాలలు పూర్తి స్థాయి లో బంద్ విజయవంతంగా జరిగింది SFI చేస్తున్న డిమాండ్స్ ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి ఖాళీగా ఉన్న టీచర్స్, ఎంఈఓ , డీఈవో, పోస్టు లను భర్తీ చేయాలి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి, పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి, అన్ని ప్రభుత్వ విద్య సంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి, పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి అదేవిధంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలి, అద్దె భవనాలు నడుస్తున్న వసతి గృహాలకు అదేవిధంగా గురుకుల పాఠశాలలో నూతన భవనం ఏర్పాటు చేయాలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలి , నూతన విద్యా విధానం 2020 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి అనేక విద్యార్థి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చిన వెంటనే పరిష్కరించాల్సిందిగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ ) డిమాండ్ చేస్తున్నాం అందుకుగాను విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం పాఠశాల టీచర్స్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్స్ ప్రైవేటు కార్పొరేటు యాజమాన్యాలకు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి విప్లవ వందనాలు తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి సంఘ నాయకులు షేక్ షాదుల్ , షేక్ జబీర్, మొహ్మద్, ఇస్మాయిల్, షేక్ ఇస్మాయిల్, అసాద్ అమీర్ పఠాన్, ఆశం, నవీన్,బాను ప్రసాద్,ఈశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహా లక్ష్మి పథకం – మహిళల గౌరవానికి మార్గదర్శి చారిత్రాత్మక నిర్ణయం

- **మహిళలకు కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం**
- **10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో ఇల్లు, రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదు -ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాగూర్**




**చట్టం రామగుండం :** 23.07.2025 నాటికీ మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రు. 6680 కోట్ల ప్రయాణ చార్జీలను అదా చేసుకున్న సందర్భంగా రాష్ట్ర మహిళా మండలి అందరికీ రామగుండం నియోజకవర్గ మహిళలందరికీ హార్దిక శుభాకాంక్షలు తెలిపిన రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్ .రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ గోదావరిఖని బస్టాండ్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహా లక్ష్మి పథకం మహిళల గౌరవానికి, సమాజంలో సమాన హక్కులకు మార్గదర్శకంగా నిలుస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గం అభివృద్ధి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో పెట్టి చూపిస్తాం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు.ఈ చారిత్రాత్మక పథకం ద్వారా లక్షలాది మహిళలకు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భాద్యతలను తగ్గించడమే కాకుండా, వారి ఆత్మవిశ్వాసం, స్వేచ్ఛకు బలమైన దిశను అందించినట్లు పేర్కొన్నారు. ఇది కేవలం ప్రయాణం మాత్రమే కాకుండా - మహిళల జీవితంలో మార్పు తీసుకువచ్చే ఉద్యమంగా మారిందని కొనియాడారు. దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న ఈ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న తెలంగాణ ఆర్టీసీ సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల రవాణా అవసరాల్ని అందరికీ సమానంగా అందిస్తూ, సమాజాన్ని ముందుకు నడిపించే సంకల్పానికి RTwC నిలబడి ఉందన్నారు. మహా లక్ష్మి పథకం అమలులో 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా, ఈ సందర్భంగా ఆర్టీసీ లో అత్యుత్తమ సేవలు అందించిన కార్మికులను ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది. మహిళల జీవితాల్లో వెలుగులు నింపే ఈ పథకం కొనసాగింపు కోసం అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని డిపో మేనేజర్ ఆర్టీసీ అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు ప్రజలు తదితరులు ఉన్నారు.

## పెట్రేగుతున్న హిందీ భాష యుద్ధం

తమిళనాడులో ప్రారంభమైన భాషా యుద్ధం ఇప్పుడు రాష్ట్రాలకు సోకుతోంది. ప్రత్యక్షంగానో పరోక్షంగానో మొన్నటివరకు కర్ణాటక, తరువాత మహారాష్ట్ర.. ఇప్పుడు తెలంగాణలో హిందీ భాషపై యుద్ధం ప్రకటించారు. వన్ నేషన్, వన్ కార్డ్, వన్ లాంగ్వేజ్ అంటూ బిజెపి నినాదాన్ని రాష్ట్రాల్లో ఏదో రకంగా ప్రతిక్షేపించేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. డీలిమిటేషన్, త్రీ భాష సిద్ధాంతంతో పాటు.. ఇతర అంశాలలో సౌత్ రాష్ట్రాలను బిజెపి టార్గెట్ చేస్తోంది. జాతీయవాదాన్ని అడ్డుపెట్టుకొని అధికారాన్ని సంపాదించే పనిలో మోదీ నిమగ్నమయ్యారు. హిందీ భాషకు ప్రాధాన్యత ఇవ్వాలని త్రీ భాష సిద్ధాంతాన్ని తమిళనాడులో టార్గెట్ చేస్తే తంబీలు తరిమికొట్టిండ్రు.. అయినా కూడా అక్కడ ప్రాంతీయ పార్టీలతో కలిసి ఏదోరకంగా మద్దతు సంపాదించి భాషను ప్రతిక్షేపించేందుకు పన్నాగాలు చేస్తూనే ఉన్నారు. రీసెంట్ గా కన్నడలో కమలహాసన్ వ్యాఖ్యలతో కాస్త భాషపై యుద్ధానికి సన్నద్ధం చేసినా ప్రస్తుతానికి కనుమరుగయ్యింది. అయితే కర్ణాటకలో ప్రధాన ప్రతిపక్షంలో బిజెపి ఉండటం వల్ల అక్కడ బాష ప్రతిక్షేపన కార్యక్రమం ఏదోరకంగా జరుగుతుందనే భావన బలంగా ఉంది. ఇక మరాఠీలో హిందీ భాష రుద్దడంపై మహారాష్ట్ర మండిపడింది. అక్కడ శివసేన శిలికలతో కొంతమేర లబ్ది పొంది..పూర్తిస్థాయిలో బిజెపి అధికారం చేపట్టాక తన సిద్ధాంతానికి మార్గం వేసుకునే పనిలో పడింది. ఠక్రే సోదరులు ఒకటవడంతో బిజెపికి భయం ఉందని చెప్పొచ్చు. ఇక ఏపీలో సర్కారు భాగస్వామ్యం ఉంది కాబట్టి అక్కడ పెద్దగా సమస్య రాదనే భావన బిజెపికి ఉంది. త్రీ భాష సిద్ధాంతం, డీలిమిటేషన్ కోసం విభజన ప్రక్రియను అనుసరిస్తున్నారు. సౌత్ రాష్ట్రాలన్నీ ఐక్యం అయ్యేందుకు మేధావులు, వివిధ పార్టీల అధ్యక్షులు సైతం ప్రజలను అప్రమత్తం చేస్తూనే ఉన్నారు. భాషకు, అభివృద్ధికి ఏమాత్రం సంబంధం లేదని ప్రజలకు తెలియజేసేందుకు మేధావివర్గం సన్నద్ధమవుతోంది. ఇంకా కేరళ, ఒడిస్సా, వెస్ట్ బెంగాల్, పంజాబ్ తో పాటు భాషా రాష్ట్రాలన్నీ జాతీయ భాషను విస్మరిస్తూనే ఉన్నాయి. జాతీయ భాష అనేది ముఖ్యమైన అంశం కాదని నొక్కి చెబుతున్నాయి. భాష యుద్ధంపై తెలంగాణ నుంచి స్పష్టమైన ప్రకటన వచ్చేసింది. మొన్న జైపూర్ లో జరిగిన టాక్ జర్నలిజం చర్చలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిలిమిటేషన్, త్రీభాష సిద్ధాంతంపై కుండబద్దలు కొట్టేశారు. డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర పన్నుతున్నారని అన్నారు. ఇది వాస్తవిక రూపమే. యావత్ అధికారం, దేశాన్ని ఒకే చేతిలో పెట్టుకునేందుకు మోడీ వేస్తున్న ప్రణాళిక అని నొక్కి చెప్పారు. యూపీ లాంటి ఒక్క రాష్ట్రం కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా మారడం సమాఖ్య వ్యవస్థకు మంచిది కాదన్నారు. జనాభా నియంత్రణను అద్భుతంగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గ పునర్విభజనతో తీవ్ర నష్టం జరుగుతుందని చెప్పిండ్రు. దేశానికి ఒక జాతీయభాష ఉండాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. మంద బలం, అధికారం ఉన్నాయన్న ఆహంకా రంతో బలవంతంగా హిందీని రుద్దుతామంటే ఒప్పుకునేది లేదని హెచ్చరించారు. తెలంగాణలోని ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఏకాభిప్రాయంతోనే ఉన్నాయని స్పష్టం చేశారు. అనేక భాషలు, సంస్కృతులు ఉన్న భిన్నత్వమైన దేశంలో ఇలాంటి వర్గీకరణ ఏమాత్రం మంచిది కాదని మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలను టార్గెట్గా చేసుకొని తమ భాషను ప్రవేశ పెట్టాలనుకోవడం సరికాదన్నారు. ఎంతో పోరాటం చేసి సాధించిన తెలంగాణలో ఒక భాషా అంటూ ఉంది. తెలంగాణలో ఇతర భాషల వారు కూడా ఉన్నారు. వ్యాపారాలు చేసుకునేటోలు, ఇతర అవసరాల కోసం తెలంగాణ భాషను నేర్చుకుంటున్నారు. అదే తీరులో హిందీ కూడా నేర్చుకుంటారని అన్నారు. అంతేగాని స్పెషల్ గా హిందీ భాషను తప్పనిసరి చేయడం, రుద్దడం మేము ఆహ్వానించమని తేల్చి చెప్పేశారు. ఆయా రాష్ట్రాల భాషా పండితులు బిజెపి విధానం, మోడీ ప్రణాళికలపై ఆగ్రహిస్తుండ్రు. హిందీ భాషకోసం బడ్జెట్ లో భారీగా నిధులు కేటాయించడం దేనికి సాంకేతికమనీ ప్రశ్నిస్తుండ్రు. మోడీ స్వార్థపూరిత లక్ష్యాలతో ఇప్పటికే రాష్ట్రాల్లో పలు భాషలు నిర్వీర్యం అయినాయి. ప్రస్తుత కాలంలో ఇంగ్లీష్ ప్రాధాన్యత ఉండటంతో ప్రపంచ దేశాల్లో అవకాశాల కోసం ప్రామాణికంగా తీసుకుంటుండ్రు. కారణంగా చాలామంది అధికారిక రాష్ట్ర భాషలకు దూరమైతుండ్రు.



{ పట్ట. హరి ప్రసాద్, జర్నలిస్ట్ }
[ 8790843009 ]

## మత్తు పదార్థాలపై అవగాహన కోసం వాలీబాల్ టోర్నమెంట్




**చట్టం కోరుట్ల :** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ IPS ఆదేశాల మేరకు, ఎస్డీపీవో మెట్ పల్లి డిఎస్పీ అడ్లూరి రాములు పర్యవేక్షణలో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సురేష్ బాబు ఆధ్వర్యంలో సర్కిల్ లెవల్ ఆంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్కిల్ స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించబడింది. ఇందులో సబ్ ఇన్స్పెక్టర్లు ఎమ్. చిరంజీవి, జి. నవీన్ కుమార్, ఎం. శ్రీధర్ రెడ్డి తో పాటు మండల క్రీడాకారులు పాల్గొన్నారు. విజేతలకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మత్తు పదార్థాల విషయంలో అవగాహన కల్పిస్తూ, యువత అలాంటి వాటికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి క్రీడాకారుడు డ్రగ్ ఫ్రీ సమాజ నిర్మాణంలో రోల్ మోడల్ గా మారాలని తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన సీనియర్ పీఈటీలైన గంగాధర్, లక్ష్మీనారాయణ మరియు క్రీడాకారుడు భారీలను సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు శాలువా కప్పి సత్కరించారు.

## బాన్సువాడలో మహాలక్ష్మి సంబరాలు పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం

**చట్టం న్యూస్ బాన్సువాడ :** మహిళల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బాన్సువాడ ఆర్టీసీ బస్టాండ్లో జరిగిన 'మహాలక్ష్మీ పథకం' సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. మహిళల కోసం ఈ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వారి ఆర్థికప్రగతే లక్ష్యంగా కృషి చేస్తోందన్నారు. దీని కోసం ఇప్పటివరకు రూ.6,680 కోట్లు కేటాయించారనితెలిపారు. బాన్సువాడ పరిధిలోనే సుమారు 1.63 కోట్ల మహిళలు ఉచిత బస్సులో ప్రయాణించారని.. దీని కోసం ప్రభుత్వం రూ.62 కోట్లు చెల్లించిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, సబ్ కలెక్టర్ కిరణ్మయి,డిపో మేనేజర్ సరితాదేవి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## రాజకీయ కక్షపూరిత కేసులు బహిర్గతం



**చట్టం రామగుండం :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వీ హెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల హరీష్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. సోషల్ మీడియాలో కేసులు చెల్లవని తెలిసినా కేవలం ప్రజలను భయపెట్టడానికే ఈ చర్యలు చేపడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్త గతంలో బండి సంజయ్ పై అనుచిత వాక్యాలు చేశారంటూ చేసిన ఫిర్యాదు పై ఈ నెల 16వ తేదీన గోదావరిఖని ఒకటో పట్టణ పోలీసులు నోటీసులు అందజేయగా వాటికి వివరణ ఇచ్చేందుకు పోలీస్ స్టేషన్ కు హరీష్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ నాయకులు అసభ్యంగా మాట్లాడినా కేసులు నమోదు చేయలేదు. కానీ, ఇప్పుడు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తేనే కేసులు పెడుతున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని హరీష్ రెడ్డి మండిపడ్డారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి వస్తుందని ధీమా వ్యక్తం చేసిన ఆయన మేము కూడా ఒక బుక్కు పెట్టుకుంటాం... వారి పేరు నమోదు చేసి వడ్డీతో సహా చెల్లిస్తాం అని హరీష్ రెడ్డి హెచ్చరించారు. పోలీసులు విచారణకు పిలిచినప్పుడు తాను హాజరై సమాధానం ఇచ్చినట్లు పేర్కొన్న ఆయన, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించినందుకే అక్రమ కేసులు పెడుతున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. సోషల్ మీడియా కేసులు చెల్లవని తెలిసిన అక్రమ కేసులు నమోదు చేస్తూ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని విమర్శించారు. ఇప్పటివరకు హైదరాబాద్, గోదావరిఖనిలో 10 కేసులు నమోదయాయని వీటిని చట్టబద్ధంగా న్యాయస్థానాల్లోనే ఎదుర్కొంటామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

## కార్తీక్ రావును ఆటోతో ఢీ కొట్టిన డ్రైవర్ అరెస్ట్



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో ఇటీవల సాయంత్రం స్నేహితులతో కలిసి వాకింగ్కు వెళుతుండగా ప్రమాదవశాత్తు మత్తు మందు సేవించి ఉన్న ఆటో డ్రైవర్ రాజు అప్రమత్తంగా ఆటో నడవడంతో కార్తీక్ రావుకు తీవ్ర గాయాలయి హైదరాబాద్ మహానగరంలోని యశోద ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా ఆటో డ్రైవర్ ను మాత్రం అరెస్టు చేయకుండా వదిలేయడంతో గ్రామస్తులు కుటుంబ సభ్యులు నిరసన వ్యక్తం చేయగా బాసర ఎస్సై శ్రీనివాస్ బుధవారం ఉదయం అటు డ్రైవర్ను పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## సిబ్బంది పనితీరును తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ కే. సుష్మ




**చట్టం/ పరకాల :** పరకాల మున్సిపాలిటీ సిబ్బంది పని తీరుపై బుధవారం మున్సిపల్ కమిషనర్ కే సుష్మ ఉదయం 5 గంటలకు ఆకస్మిక తనిఖీ చేసి ఇద్దరు డ్రైవర్లు సమయానికి రాకపోవడంతో వారికి లీవ్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సిబ్బందితో మాట్లాడుతూ వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు సైడ్ డ్రైనేజీలు క్లీన్ చేయాలని, కాలనీలో చెత్త నిలువ లేకుండా ఎప్పటికప్పుడు ట్రాక్టర్లో డంపింగ్ యార్డ్ కు తరలించాలని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రెస్క్యూ టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని, పారిశుధ్య సమస్యలను శానిటరీ జవాన్ల ఎం. మహేష్ 955062997, ఎస్. సతీష్ 7386881788,ఎస్. రాజు 9177557767 నెంబర్ లకు తెలపాలని కోరారు.

## మాజీ , చైర్మన్ శోభ కు సన్మానం



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పిడిసిల్ల ప్రాథమిక ,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి కోటేశ్వర్లు, ఎండి సాదిక్ సంయుక్త ఆధ్వర్యంలో మాజీ ఏఏపిసి చైర్మన్ కొండ్ర శోభ కు ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఇదే వేదిక పైన నూతనంగా ఎన్నికైన ఏఏపిసి చైర్మన్ గొర్రె సుమలత కు స్వాగత సన్మానం చేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు కోటేశ్వర్లు, సాధిక్ మాట్లాడుతూ వారు పాఠశాలకు చేసినటువంటి సేవలను కొనియాడుతూ, వీరవనిత గా, గానకోకిల గా శ్లాఘించారు. ఎల్లవేళలా పాఠశాలల అభివృద్ధియే ధ్యేయంగా, మధ్యాహ్న భోజన అమలు తీరును పర్యవేక్షిస్తూ, పారిశుద్ధ్య నిర్వహణకు స్కావెంజర్లను నియమించి, బడిబాటలో చురుకుగా పాల్గొంటూ, విద్యార్థుల నమోదులో, మౌలిక వసతుల కల్పనలో చేసిన కృషి మరువలేనిదని కీర్తించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవీందర్, శ్రీనివాస్, విజయ్ కుమార్, మధుసూదన్, శ్రీధర్, సంజీవ్, స్కావెంజర్లు, ఎం డి ఎం వర్కర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం మండల అధ్యక్షులు



**చట్టం నసురుల్లాబాద్:** భారతీయ జనతా పార్టీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు చందూరి హనుమన్లు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సందర్భంగా మండల అధ్యక్షులు హనుమాన్లు మాట్లాడుతూ నసురుల్లాబాద్ మండలంలోని ప్రతి గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి, స్థానాలలో బిజెపి పార్టీ పోటీ చేసి గెలుపే లక్ష్యంగా వెళ్తామని తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేనిఫెస్టోను అమలు పరచడంలో విఫలమైనదని, కానీ బిజెపి పార్టీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి ఒకరు గమనించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చందూరి హనుమాన్లు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సతీష్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, ఎన్నికల కన్వీనర్ శంకర్ నాయక్, శక్తి కేంద్ర ఇన్చార్జ్ లు, నాగరాజు దత్తు, మండల ఉపాధ్యక్షులు శేఖర్ దళిత మోష మండల అధ్యక్షుడు కుర్రోల, ఓ బి సి మండల అధ్యక్షులు సాయిలు, బూత్ అధ్యక్షులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు ముందస్తు టీకాలు



**చట్టం నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టిలోని హనుమాన్ మందిరం వద్ద పశువుల చికిత్సల శిబిరాన్ని బుధవారం ఉదయం ఏర్పాటు చేశారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ ముస్తాక్ పశువులకు గుండె జబ్బు వ్యాధి రాకుండా టీకాలను వేశారు. దాదాపు 200 పశువులకు (గేదెలు, ఆవులు) టీకాలు వేసినట్లు వైద్యాధికారి చెప్పారు. అదేవిధంగా సాధారణ వైద్య చికిత్సలు కూడా చేపట్టి మందులు, మాత్రలు పంపిణీ చేసినట్లు చెప్పారు.రైతులు పశువులకు గుండె జబ్బులు, లాంపి స్కిన్ వ్యాధులు రాకుండా ముందస్తుగా టీకాలు వేయించుకోవాలని అన్నారు.

